ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్

మా కలం - సామాన్యుడి బలం

స్వర్ణసాగరం

CELL : 9440352036

WWW.SWARNASAGARAM.COM

PRGI : APTEL/26/A1104

జాతీయ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

9440352036

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ

సంపుటి : 1, సంచిక : 216

పేజీలు : 8

శుక్రవారం 30 అక్టోబర్ 2026

వెల : 2-00

బంగాళాఖాతంలో కొత్త అల్పపీడనం

- అర్నబ్ తుపాను ప్రభావం నుంచి కోలుకోకముందే మరో ముప్పు
- దక్షిణ అండమాన్ సముద్రంలో కొత్త అల్పపీడనం
- రానున్న 48 గంటల్లో వాయుగుండంగా మారే అవకాశం
- నవంబర్ 2, 3 తేదీల్లో ఉత్తర, దక్షిణ కోస్తాంధ్రలో భారీ వర్షాలు
- కొత్త హెచ్చరికతో రైతులు, తీరప్రాంత ప్రజల్లో ఆందోళన

2





రబీ సాగుపై ఎల్‌నినో పంజా

- దేశవ్యాప్తంగా 59 శాతం పడిపోయిన గోధుమల సాగు
- ఆందోళనలో రైతులు!
- ఎల్‌నినో ఎఫెక్ట్ రబీ పంటల సాగుపైనా పడింది
- దేశంలో ఈ రబీ పంటల సాగు విస్తీర్ణం 28.26 లక్షల హెక్టార్ల నుంచి 18.02 లక్షల హెక్టార్లకు తగ్గింది

2

రెబల్ అభ్యర్థులపై వెంటనే వేటు వేయండి

- పొత్తు ధర్మాన్ని తప్పనిసరిగా పాటించాలి
- ఎన్డీఏ అభ్యర్థుల గెలుపు బాధ్యత మంత్రులదే
- జిల్లా ఇన్‌ఛార్జులు సమన్వయంతో పనిచేయాలి
- స్థానిక ఎన్నికలకు ఇప్పటి నుంచే సిద్ధం కావాలి

3



పరిశ్రమలకు ఫుల్ జోష్

- 48 అజెండా అంశాలకు ఆమోదం
- అమరావతి నిర్మాణానికి రూ.1,925 కోట్ల పనులు
- డేటా సెంటర్, సెమీకండక్టర్ ప్రాజెక్టులకు గ్రీన్‌సిగ్నల్
- భారీ పెట్టుబడులకు భూకేటాయింపులు
- క్వాంటమ్ వ్యాలీలో హార్డ్‌వేర్ తయారీ పార్కు



అమరావతి, స్వర్ణసాగరం

పెట్టుబడులకు గ్రీన్ సిగ్నల్, పరిశ్రమలకు ఫుల్ జోష్ అమరావతి నిర్మాణానికి మరింత ఊపు, రాష్ట్ర అభివృద్ధికి ఊతం ఇచ్చేలా రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయాలు తీసుకుంది. భారీ పారిశ్రామిక ప్రాజెక్టుల నుంచి సెమీకండక్టర్ తయారీ వరకు సాగునీటి పనుల నుంచి స్వచ్ఛ ఇంధనం వరకు పలు రంగాలకు సంబంధించిన ప్రతిపాదనలకు పచ్చజెండా ఊపింది. భూకేటాయింపులు, పెట్టుబడుల ప్రోత్సాహకాలు, మౌలిక సదుపాయాల - మిగతా2లో

తుపాను బాధితులకు అండగా నిలవండి

- పార్టీ శ్రేణులకు జగన్ పిలుపు
- ప్రభుత్వ సహాయక చర్యలు పూర్తిగా విఫలమయ్యాయని జగన్ విమర్శ
- టీడీపీ నేతలు బియ్యం మాఫియాను ప్రోత్సహిస్తున్నారని ఆరోపణ
- సోనా మసూరి బియ్యం ధర కేజీ రూ.90 దాటిందని వ్యాఖ్య



అమరావతి, స్వర్ణసాగరం

అర్నబ్ తుపాను బాధిత ప్రాంతాల్లో ప్రజలకు అండగా నిలవాలని వైసీపీ అధినేత జగన్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో సహాయక చర్యలు విఫలమయ్యాయని విమర్శించారు. అధికార పార్టీ నేతలు 'బియ్యం మాఫియా'ను ప్రోత్సహిస్తూ కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి జిల్లా అధ్యక్షులు, రీజనల్ కో-ఆర్డినేటర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ... 'గ్రామ, వార్డ సచివాలయాల నిర్వీర్యం, వాలంటీర్ల వ్యవస్థ రద్దు ప్రభావం తుపాను సహాయక చర్యలపై స్పష్టంగా - మిగతా3లో

భయం వద్దు.. ఆదుకుంటాం!

- తుపాన్ బాధితులకు సీఎం చంద్రబాబు భరోసా
- ప్రాథమిక అంచనా ప్రకారం రూ.4,600 కోట్ల నష్టం
- కొబ్బరి, ఆయిల్‌పామ్ చెట్టుకు రూ.1,500 పరిహారం
- బాధిత కుటుంబాలకు 25 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు
- విద్యుత్ పునరుద్ధరణకు అదనపు సిబ్బంది
- నష్టాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించిన ముఖ్యమంత్రి



2



అమరావతి, స్వర్ణసాగరం

అర్నబ్ తుపాన్ ప్రభావంతో నష్టపోయిన ప్రజలను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భరోసా ఇచ్చారు. తుపాన్ కారణంగా ప్రాథమిక అంచనా ప్రకారం రాష్ట్రంలో సుమారు రూ.4,600 కోట్ల నష్టం వాటిల్లినట్లు వెల్లడించారు. బాధితులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, నష్టాన్ని అంచనా వేసి సహాయక చర్యలను వేగవంతం చేస్తామని తెలిపారు. గురువారం తుపాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన ఆయన.. దెబ్బతిన్న పంటలు, విద్యుత్ వ్యవస్థ, నివాస ప్రాంతాలను పరిశీలించారు. పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందుతున్న బాధితులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మొదట ఏరియల్ వ్యూ ద్వారా తుపాన్ ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన ముఖ్యమంత్రి, అనంతరం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని కాట్రేనికోన మండలానికి చేరుకున్నారు. చెయ్యేరు, వేట్లపాలెం, గచ్చకాయలపొర గ్రామాల్లో పర్యటించి తుపాన్ కారణంగా దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలించారు. పంటలు నష్టపోయిన రైతులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. పునరావాస కేంద్రాల్లో ఉన్న ప్రజల అవసరాలు, వారికి అందుతున్న సదుపాయాలపై ఆరా తీశారు. అనంతరం ముమ్మిడివరం నియోజకవర్గంలోని గచ్చకాయలపొర గ్రామంలో నిర్వహించిన మీడియా సమావేశంలో సీఎం మాట్లాడుతూ.. - మిగతా3లో



పోలీసుల లాఠీలకు భయపడొద్దు

- నవంబర్1న ర్యాలీకి తరలిరండి
- ప్రజలకు రాహుల్ గాంధీ పిలుపు
- ఇండీ కూటమి నవంబర్ 1న తలపెట్టిన చలో దిల్లీ ర్యాలీలో ప్రతిఒక్కరూ పాల్గొనాలి
- తమ కుతంత్రాలను ప్రయోగించే దమ్ము బీజేపీకి లేదు
- దేశాన్ని కాపాడుకోవడానికి కలిసికట్టుగా నడుద్దాం



డిజిటల్ మోసాలకు బ్యాంకులే నష్టపరిహారం చెల్లించేలా జవాబుదారీగా చేయాలి

- బ్యాంకులే నష్టపరిహారం చెల్లించాలి
- అసాధారణ లావాదేవీలపై నిఘా
- తగ్గిన డిజిటల్ అరెస్ట్ కేసులు
- విద్యావంతులూ మోసపోతున్నారు
- డిజిటల్ అరెస్టులపై సీజేఐ ఆగ్రహం

ఎరుపెక్కిన ఆకాశం..

ఛత్తీస్‌గఢ్‌లోని పలు ప్రాంతాల్లో ఆకాశం అకస్మాత్తుగా రక్తవర్ణంలోకి మారడం తీవ్ర కలకలం రేపింది. దంతెవాడ, కిరండోల్ వంటి ప్రదేశాల్లో నింగి ఎర్రగా మారిన దృశ్యాలు ఇప్పుడు ఇంటర్నెట్‌లో వైరల్ అవుతున్నాయి. అర్నబ్ తుపాను కారణంగానే వాతావరణంలో ఈ వింత మార్పు చోటుచేసుకుందని స్థానికులు, నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. అయితే, ఆకాశం ఎర్రగా మారడానికి, తుపానుకు మధ్య ఉన్న సంబంధంపై అధికారికంగా ఎటువంటి ధ్రువీకరణ లేదు.తుపాను సమయంలో బలమైన గాలులు వీచినప్పుడు భారీ మొత్తంలో ధూళి, ఇసుక, ముఖ్యంగా ఇనుము అధికంగా ఉండే ఎర్రమట్టి గాలిలోకి లేస్తాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు. 'న్యూయార్క్ టైమ్స్' కథనం ప్రకారం.. ఈ ధూళి కణాలు వాతావరణంలోని పైపొరల్లోకి చేరడం వల్ల ఆకాశం అసాధారణంగా ఎర్రటి రంగులో కనిపిస్తుంది. అర్నబ్ తుపాను విషయంలోనూ ఇదే జరిగి ఉండవచ్చని భావిస్తున్నారు. ఈ భయానక దృశ్యాలు సోషల్ మీడియాలో



సృజనాత్మక చర్చకు దారితీశాయి. ప్రముఖ నెట్‌ఫ్లిక్స్ సిరీస్ 'స్ట్రేంజర్ థింగ్స్'లోని 'అప్‌సైడ్ డౌన్' ప్రపంచాన్ని గుర్తుచేస్తోందని ఒక యూజర్ కామెంట్ చేయగా, 'వెక్‌నా వస్తున్నాడు' అంటూ మరో యూజర్ పోస్ట్ చేశారు. మరికొందరు దీన్ని 'ఈవిల్ డెడ్' సినిమా సెట్‌తో పోల్చారు. అయితే, కొందరు మాత్రం ఇది ప్రమాదకరమైన సంకేతం కావచ్చని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.

ఇలాంటి ఘటనే ఈ ఏడాది మే నెలలో ఆస్ట్రేలియాలోనూ చోటుచేసుకుంది. 'నరెల్లే' తుపాను పశ్చిమ ఆస్ట్రేలియాలోని డెన్‌హామ్‌ను తాకినప్పుడు ఆకాశం ఇలాగే ఎర్రగా మారింది. అమెరికాకు చెందిన నేషనల్ ఓషియానిక్ అండ్ అట్మాస్ఫియరిక్ అడ్మినిస్ట్రేషన్ ప్రకారం, ఆస్ట్రేలియాలోని ఆ ప్రాంత నేలల్లో ఇనుము శాతం అధికంగా ఉంటుంది. తుపాను గాలుల వల్ల ఈ మట్టి గాలిలో కలిసి ఆక్సీకరణకు గురైనప్పుడు, ఆకాశం అంగారక గ్రహంలా ఎరుపు రంగులోకి కనిపిస్తుంది. కాగా, 'అత్యంత తీవ్రమైన తుపాను'గా భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వర్గీకరించిన అర్నబ్ తుపాను, అక్టోబర్ 28న గంటకు 130 కిలోమీటర్ల వేగంతో ఆంధ్రప్రదేశ్ తీరాన్ని దాటింది. దీని ప్రభావంతో భారీ వృక్షాలు నేలకూలాయి, పంటలు, ఇళ్లు నీట మునిగాయి. రవాణా, విద్యుత్ వ్యవస్థలకు తీవ్ర అంతరాయం కలగడంతో పాటు, మత్స్యకార కార్యకలాపాలు పూర్తిగా నిలిచిపోయాయి.

రబీ సాగుపై ఎల్‌నినో పంజా

వాతావరణ మార్పులు, ఎల్‌నినో ప్రభావం దేశంలో వ్యవసాయ రంగంపై ఆందోళన పెంచుతున్నాయి. ఇప్పటికే ఖరీఫ్ (వర్షాకాలం) పంటల సీజన్‌ను అతలాకుతలం చేసిన ఎల్‌నినో ప్రభావం ఇప్పుడు రబీ (శీతాకాలం) పంటలపైనా తీవ్రంగా పడుతోంది. ఈ ఏడాది రుతుపవనాల సీజన్‌లో సాధారణం కంటే 13 శాతం తక్కువ వర్షపాతం నమోదు కావడంతో వాతావరణ సమతుల్యత పూర్తిగా దెబ్బతింది. దీని వల్ల పొలాల్లో తగినంత తేమ లేక రైతులు సాగు పనుల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నేలలో తేమ తగ్గడం సహా సాగునీటి లభ్యతపై ఆందోళనల కారణంగా గోధుమలు, శనగలు సహా పలు పంటల సాగు నెమ్మదించింది. ఈ ఎల్‌నినో– రబీ పంటల విత్తనాలు వేసే ప్రక్రియను తీవ్రంగా ప్రభావితం చేసింది. కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ తాజాగా విడుదల చేసిన నివేదిక ఈ ఆందోళనకరమైన పరిస్థితుల్ని కళ్లకు కట్టింది.

సగానికిపైగా పడిపోయిన గోధుమల సాగు

సాధారణంగా గోధుమల సాగు కాలం దేశంలో అక్టోబర్ నుంచి నవంబర్ వరకు ఉంటుంది. మార్చి– ఏప్రిల్ నాటికి కోతకు వస్తుంది. అయితే కేంద్ర వ్యవసాయ శాఖ రిపోర్ట్ ప్రకారం గత పంటల కాలం (2025–26) అక్టోబర్ 23వ తేదీ గణాంకాలతో పోలిస్తే, ప్రస్తుత పంటల సంవత్సరంలో (2026–27) గోధుమల సాగు విస్తీర్ణం ఏకంగా 59 శాతం క్షీణించింది. గతేడాది ఇదే సమయానికి దేశంలోని వివిధ రాష్ట్రాల్లో 27 వేల (0.27 లక్షలు) హెక్టార్లలో గోధుమ విత్తనాలు వేయగా, ఈసారి చూస్తే అది కేవలం 11 వేల (0.11 లక్షలు) హెక్టార్లకే పరిమితమైంది. గోధుమలతో పాటు



శనగలు, అన్ని రకాల పప్పుధాన్యాల సాగు విస్తీర్ణం కూడా భారీగా పడిపోయింది. గతేడాది అక్టోబర్ 23 నాటికి 3.77 లక్షల హెక్టార్లలో శనగలు సాగు చేయగా, ఈసారి 2.21 లక్షల హెక్టార్లకే పరిమితమైంది. పప్పుధాన్యాలు, నూనె గింజల సాగు తగ్గడం కూడా ఆహార సరఫరాపై ప్రభావం చూపొచ్చనే ఆందోళన వ్యక్తమవుతోంది.

రాజస్థాన్‌లోనే 58 శాతం తగ్గిన రబీ సాగు

రాజస్థాన్ రాష్ట్రంలో రబీ పంటల సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గింది. గోధుమలు, ఆవాలు, బార్లీ, శనగలు, కందులు, బఠానీలు వంటి పంటలు కలిగి గతేడాది ఇక్కడ అక్టోబర్ 23 నాటికి 14.13 లక్షల హెక్టార్లలో సాగు చేశారు. ఈ ఏడాది అదే తేదీ నాటికి చూస్తే 5.93 లక్షల హెక్టార్లలోనే సాగు జరిగింది. ఇక్కడ రికార్డు స్థాయిలో 8.21 లక్షల హెక్టార్ల మేర తగ్గుదల నమోదైంది. ఇది దాదాపు 58 శాతానికి సమానం. తమిళనాడులో కూడా రబీ సాగు విస్తీర్ణం సగానికి సగం తగ్గింది. యూపీలో స్వల్పంగా ప్రభావం కనిపిస్తోంది. మధ్యప్రదేశ్‌లో గతేడాది 0.20 లక్షల హెక్టార్లలో రబీ సాగు కాగా, ఈసారి అసలు నమోదు కాలేదు. ఉత్తరాఖండ్‌లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. కేరళంలో గతేడాది 0.14 లక్షల హెక్టార్లతో పోలిస్తే ఈసారి 0.11 లక్షల హెక్టార్లలో సాగు నమోదైంది. ఇలా దేశవ్యాప్తంగా 2026, అక్టోబర్ 23 వ తేదీ నాటికి చూస్తే రబీ పంటల మొత్తం సాగు విస్తీర్ణం 18.02 లక్షల హెక్టార్లుగా ఉంది. గతేడాది ఇదే తేదీ నాటికి ఇది ఏకంగా 28.26 లక్షల హెక్టార్లుగా ఉండటం గమనార్హం. ఎల్‌నినో కారణాలతో ఈసారి 10.24 లక్షల హెక్టార్ల వరకు తగ్గుదల నమోదైంది. ఈసారి శీతాకాలంలో వరి సాగు విస్తీర్ణం కూడా సగానికి సగం తగ్గింది. ఇదిలా ఉండగా, జొన్న, సజ్జ, రాగులు, ఇతర చిరుధాన్యాలు వంటి వాటి సాగు విస్తీర్ణం మాత్రం 13 వేల హెక్టార్ల నుంచి ఈసారి 23 వేల హెక్టార్లకు పెరగడం విశేషం. అయితే అన్ని రాష్ట్రాల్లో సాగు తగ్గలేదు. కర్ణాటకలో రబీ పంటల సాగు విస్తీర్ణం 1.80 లక్షల హెక్టార్ల నుంచి 1.91 లక్షల హెక్టార్లకు పెరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో కూడా 0.23 లక్షల హెక్టార్లతో పోలిస్తే ఈసారి 0.37 లక్షల హెక్టార్లలో సాగు నమోదైంది. భారత వాతావరణ శాఖ గణాంకాల ప్రకారం దేశంలో రుతుపవనాల సీజన్‌లో జూన్– సెప్టెంబర్ మధ్య దేశంలో సాధారణం కంటే 13 శాతం తక్కువ వర్షపాతం నమోదైంది. పంజాబ్‌లో సాధారణం కంటే 38 శాతం, రాజస్థాన్‌లో 22 శాతం తక్కువ వర్షపాతం నమోదైంది. సెప్టెంబర్ చివరినాటికి ఈ రాష్ట్రాల్లోని జలాశయాల్లో నీటి నిల్వలు కూడా తక్కువగా ఉన్నాయి. దేశంలోని మొత్తం గోధుమ సాగు విస్తీర్ణంలో పంజాబ్, రాజస్థాన్ రాష్ట్రాల వాటానే 31 శాతంగా ఉండగా, ఈ రాష్ట్రాల్లోనే ఇప్పుడు ఎక్కువగా సాగు విస్తీర్ణం తగ్గడం ఆందోళన కలిగిస్తోంది.

పోలీసుల లాఠీలకు భయపడొద్దు

నవంబర్ 1న ఇండీ కూటమి తలపెట్టిన చలో దిల్లీ ర్యాలీలో ప్రతిఒక్కరూ పాల్గొనాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పిలుపునిచ్చారు. పోలీసులు, లాఠీలకు భయపడాల్సిన అవసరం లేదన్నారు. తమ కుతంత్రాలను ప్రయోగించే దమ్ము బీజేపీకి లేదన్నారు. రాజ్యాంగాన్ని రక్షించుకోవటానికి, దేశాన్ని కాపాడుకోవడానికి కలిసికట్టుగా నడుద్దామని రాహుల్ గాంధీ అన్నారు. ముఖ్యంగా రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా విద్యార్థి సంఘాలన్నీ ఈ మార్చ్‌లో పాల్గొనాలని కోరారు. ఇదో అద్భుతమైన మార్చ్ కాబోతుందని అన్నారు. ఇది కేవలం ఒక నిరసన మాత్రమే కాదని, ఈ దేశ ఆత్మ కోసం చేస్తున్న ప్రదర్శనగా రాహుల్ గాంధీ అభివర్ణించారు. "చలో దిల్లీ రాంలీలా మార్చ్, ఇది ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి, ఓటు చోరీని అరికట్టడానికి, రాజ్యాంగాన్ని రక్షించడానికి చేపట్టిన పాదయాత్ర. ఇది ఏ ఒక్క రాజకీయ పార్టీది కాదు, ఇది భారతదేశ ఆత్మ పాదయాత్ర. నరేంద్ర మోదీ, అమిత్ షా, జ్ఞానేష్ కుమార్‌లతో విసిగిపోయిన ప్రజలందరూ, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరుకునేవారు, రాజ్యాంగాన్ని రక్షించాలని కోరుకునే వారందరూ రావాలి. పోలీసులు, లాఠీల గురించి భయపడకండి. కుతంత్రాలను ప్రయోగించే దమ్ము బీజేపీకి లేదు. మాతో కవాతు చేయండి. రాజ్యాంగాన్ని, దేశాన్ని రక్షించడానికి మనం కలిసి నడుద్దాం. ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఇది దేశం కోసం జరుగుతున్న యాత్ర, ఇది మీ యాత్ర. మీరందరూ రండి మనమందరం కలిసి రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని



కాపాడుకుందాం. భారతదేశంపై దాడి జరుగుతోందని, భావ వ్యక్తీకరణపై, ఆలోచనలపై, దాడి జరుగుతోందని మీరు భావిస్తే రాజకీయలతో సంబంధం లేకుండా వచ్చి మాతో చేరండి. ఇది ఒక అద్భుతమైన యాత్ర కానుంది. ఇది మన దేశ ఆత్మను కాపాడేందుకు జరుగుతున్న యాత్ర."

ఖర్గే నివాసంలో ఇండీ కూటమి నేతల మీటింగ్

మరోవైపు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసంలో 'ఇండీ' కూటమికి చెందిన ఎంపీలు సమావేశమయ్యారు. ఖర్గేతో పాటు ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్, జైరాం రమేశ్?, గౌరవ్ గొగోయ్? సహా ఇతర పార్టీల నేతలు పాల్గొన్నారు. శుక్రవారం జరగబోయే 'మాక్ పార్లమెంట్'తో పాటు ర్యాలీ ఏర్పాట్లపై చర్చించారు. మాక్? పార్లమెంట్?లో ప్రధాన ఎన్నికల కమిషనర్ (జుజు) జ్ఞానేష్ కుమార్‌పై ప్రతీకాత్మకంగా 'అభిశంసన' ప్రక్రియను చేపట్టాలని వారు భావిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని పార్లమెంటరీ కార్యకలాపాల తరహాలో నిర్వహించాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. మొత్తం ప్రక్రియ ఒక పార్లమెంటు సమావేశంలా ఉంటుందని, ఇందులో అధికార, ప్రతిపక్షాలు ఉంటాయని పార్టీ వర్గాలు చెప్పాయి. సుమారు 40 మంది వక్తలు ఈ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం ఉందని సమాచారం. లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున ఖర్గే ఈ కార్యక్రమంలో ప్రసంగించనున్నారు. మాజీ లోక్‌సభ స్పీకర్ మీరా కుమార్ ఈ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు. ఈ 'మాక్ పార్లమెంట్' తర్వాత నవంబర్ 1న భారీ బహిరంగ సభ (ర్యాలీ) జరగనుంది.

అనేది దేశంలోని మెజారిటీ వర్గాల ప్రజల రాజ్యాంగబద్ధమైన ఓటు హక్కును లాక్కోవడానికి ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షా పన్నిన ఒక 'కుట్ర' అని కాంగ్రెస్ ఆరోపించింది. ఈ కుట్రను ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ అమలు చేశారని విమర్శించింది. సీఈసీ జ్ఞానేశ్? కుమార్ పదవి నుంచి వైదొలగాలని, ఎ×=ను నిలిపివేయాలని, ఈసీఐనెట్ పోర్టల్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు కాంగ్రెస్ కమ్యూనికేషన్స్ ఇన్‌చార్జ్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేష్ ఎక్స్? వేదికగా తెలిపారు. ఎస్ఐఆర్ పూర్తయిన లేదా కొనసాగుతున్న కనీసం ఆరు రాష్ట్రాల్లో, ఇప్పటివరకు గుర్తించిన అనుమానిత విదేశీయుల సంఖ్య సుమారుగా 1,600 మంది ఓటర్లతో పోలిస్తే చాలా తక్కువ అంటూ పేర్కొన్న మీడియా నివేదికను పోస్ట్ చేశారు.

బంగాళాఖాతంలో కొత్త అల్పపీడనం..

'అర్నబ్' తుపాను సృష్టించిన విధ్వంసం నుంచి ఆంధ్రప్రదేశ్ కోస్తా తీరం ఇంకా కోలుకోకముందే మరో ముప్పు పొంచి ఉంది. బంగాళాఖాతంలో కొత్తగా ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారి రాష్ట్రం వైపు కదిలే అవకాశం ఉండటంతో తీర ప్రాంత ప్రజలు, రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వెల్లడించిన తాజా సమాచారం ప్రకారం, దక్షిణ అండమాన్ సముద్రం పరిసర ప్రాంతాల్లో ఒక అల్పపీడనం ఏర్పడింది. ఇది రానున్న 24 గంటల్లో పశ్చిమ–వాయవ్య దిశగా పయనిస్తూ తీవ్ర అల్పపీడనంగా బలపడనుంది. ఆ తర్వాత మరో 24 గంటల్లో ఆగ్నేయ బంగాళాఖాతంలో వాయుగుండంగా కేంద్రీకృతమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ వాతావరణ వ్యవస్థ మరింత బలపడి ఆంధ్రప్రదేశ్ తీరం వైపు పయనించే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. దీని ప్రభావంతో నవంబర్ 2, 3 తేదీల్లో ఉత్తర, దక్షిణ కోస్తాంధ్ర జిల్లాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఇప్పటికే 'అర్నబ్' తుపాను కారణంగా పంట నష్టం, ఆస్తి నష్టంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న కోస్తా జిల్లాల ప్రజలను ఈ కొత్త హెచ్చరిక మరింత ఆందోళనకు గురిచేస్తోంది. రానున్న రోజుల్లో దీని తీవ్రత, కదలికలపై మరింత స్పష్టత వస్తుందని అధికారులు పేర్కొన్నారు.



డిజిటల్ మోసాలకు బ్యాంకులే నష్టపరిహారం చెల్లించేలా జవాబుదారీగా చేయాలి

డిజిటల్ మోసాలు పెరుగుతున్న వేళ సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. డిజిటల్ మోసాల బాధితులకు నష్ట పరిహారం చెల్లించేలా బ్యాంకులను జవాబుదారీగా చేయాలని చెప్పింది. ఒకవేళ బ్యాంక్? తగిన శ్రద్ధ వహించడంలో విఫలమవడం వల్లే మోసం జరిగినట్లు రుజువైతే, డిజిటల్ అరెస్టుల వంటి నేరాల బాధితులకు వారు కోల్పోయిన మొత్తాన్నైనా నష్టపరిహారంగా అందించాలని ఆదేశించింది. బాధితులకు తగిన నష్టపరిహారం అందించేందుకు ప్రతిపాదిత నియంత్రణ చట్రం తప్పనిసరిగా నిబంధనలు కల్పించాలని ధర్మాసనం స్పష్టం చేసింది. డిజిటల్ అరెస్ట్ కుంభకోణం అంశంపై సుమోటోగా విచారణ జరిపిన సీజేఐ జస్టిస్? సూర్యకాంత్, జస్టిస్ జయమాల్య బాగ్చి, జస్టిస్ వి. మోహనలతో కూడిన ధర్మాసనం ఈ మేరకు వ్యాఖ్యానించింది. డిసెంబర్ 31 నాటికి అమల్లోకి రానున్న ఆర్‌బీఐ కేవైసీ సవరణ ఆదేశాలను పరిశీలిస్తామని సుప్రీంకోర్టు తెలిపింది. ప్రతిపాదిత మార్గదర్శకాల పరిధిలోకి వచ్చే ఆర్థిక సంస్థల వివరాలను, బాధితులకు నష్టపరిహారం అందించడానికి పరిశీలిస్తున్న చర్యలను తెలియజేయాలని ధర్మాసనం ఆర్‌బీఐని కోరింది. మోసపోతున్న వినియోగదారుల అసాధారణ లావాదేవీల గురించి సమీపంలోని పోలీస్ స్టేషన్లను అప్రమత్తం చేయడం బ్యాంకుల విధి అని తెలిపింది. ఖాతాదారుని నిర్ధరిత లావాదేవీల సరళికి భిన్నంగా ఉండే అసాధారణ లావాదేవీలను తాత్కాలికంగా నిలిపివేయడం, అనుమానాస్పద కార్యకలాపాలపై ఆటోమేటెడ్ రిపోర్టింగ్, లావాదేవీల ప్రామాణికతను నిర్ధరించడానికి భౌతిక ధ్రువీకరణ వంటి తప్పనిసరి నివారణ చర్యల అవసరాన్ని గుర్తు చేసింది. విచారణ సందర్భంగా కేంద్రం, ఇతర అధికారుల తరఫున హాజరైన అటార్నీ జనరల్ ఆర్. వెంకటరమణి, గత ఏడాదితో పోలిస్తే నమోదైన డిజిటల్ అరెస్టు కేసులు సుమారు 50 శాతం తగ్గాయని కోర్టుకు తెలిపారు. కోర్టు జోక్యం, ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు, విభాగాల సమన్వయ చర్యలు, ప్రజా అవగాహన ప్రచారాల వల్లే ఈ తగ్గుదల సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు.

'విద్యావంతులు డిజిటల్ మోసాలకు ఎలా బలి అవుతున్నారు'

మరోవైపు విద్యావంతులైన పౌరులు కూడా ఇలాంటి డిజిటల్ మోసాలకు ఎలా బలి అవుతున్నారంటూ సుప్రీం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ప్రజా చైతన్య కార్యక్రమాలు, వార్తా కథనాలు, కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ ప్రజలు ఇంకా మోసపోతుండటం పట్ల భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. "మేము ఆశ్చర్యపోతున్న విషయం ఏమిటంటే ప్రజలకు ఇంకా ఎందుకు అర్థం కావడం లేదు? బాధితులకు ఏమైంది? ఈ బాధితులు ఇలా ఎలా చిక్కుల్లో పడుతున్నారు? వారికి ఈ ప్రాథమిక విషయం అర్థం కావడం లేదా? మొబైల్‌లో అరెస్టు అవుతామనే భయం ఏమిటి? మీడియాలో దీని గురించి అంతగా ప్రచారం జరుగుతోంది కదా! ఒక ప్రజాస్వామ్య దేశంలో ఉంటూ మొబైల్ ఫోన్ ద్వారానే అరెస్టు చేస్తున్నారని ఎవరైనా ఎలా నమ్మగలరా?" అని అసహనం వ్యక్తం చేశారు. డిజిటల్ అరెస్టులను అరికట్టడానికి చాలా చర్యలు తీసుకుంటున్నప్పటికీ, ఈ సమస్య నిరంతరాయంగా కొనసాగుతోందని తనకు పదేపదే సమాచారం అందుతోందని ఈ కేసులో అమికస్ క్యూరీగా ఉన్న సీనియర్ న్యాయవాది ఎన్.ఎస్. నాప్పినై కోర్టుకు చెప్పారు. గత వారం ఇలాంటి ఘటనతో ఒక మహిళ రూ. 2.5 కోట్లు కోల్పోయిందని ఆమె కోర్టుకు తెలిపారు. "ఈ ప్రాథమిక విషయం వారికి అర్థం కావడం లేదా? మొబైల్ ద్వారా అరెస్టు అవుతామనే భయం ఏమిటి? మొబైల్‌ను గోడకు కొడితే అరెస్టు ఆగిపోతుంది. ప్రజలలో ఏదో లోపం ఉంది. అందులో ఏముందో దేవుడికే తెలియాలి. మిమ్మల్ని మీరే బాధితులుగా చేసుకుంటున్నారు. చదువుకున్న వారందరూ మోసపోతుండటం మాకు నిరాశ కలిగిస్తోంది. మీరే డిజిటల్ పద్ధతిలో అరెస్టు అయితే తర్వాతి తరానికి ఏమి అందిస్తారు? డిజిటల్ అరెస్ట్?పై ఏమైనా ఉత్తర్వులు ఉన్నాయేమో తెలుసుకోవడానికి ప్రజలు కోర్టు వెబ్‌సైట్‌కు కూడా వెళ్లవచ్చు." అని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ అన్నారు.

మార్చి నాటికి భారత్‌లో ఎండలతో 55 వేల మరణాల ముప్పు?

భారత్‌కు ఎల్‌నినో రూపంలో మరో వాతావరణ ముప్పు పొంచి ఉందా? రాబోయే నెలల్లో అసాధారణ ఉష్ణోగ్రతలు ప్రాణనష్టాన్ని పెంచే ప్రమాదం ఉందని తాజా పరిశోధన ఆధారిత అంచనాలు హెచ్చరిస్తున్నాయి. అమెరికాలోని షికాగో విశ్వవిద్యాలయానికి చెందిన 'క్లైమేట్ ఇంపాక్ట్ ల్యాబ్' రూపొందించిన కొత్త ట్రాకర్ ప్రకారం.. 2026 అక్టోబర్ నుంచి 2027 మార్చి వరకు భారత్‌లో అధిక వేడి కారణంగా సాధారణ స్థాయికి మించి సుమారు 55 వేల మరణాలు సంభవించే అవకాశం ఉంది. వీటిలో ఎక్కువ భాగం మార్చిలోనే నమోదయ్యే ప్రమాదం ఉందని అంచనా. ఇది వాతావరణ సమాచారం, ఉష్ణోగ్రతల అంచనాలు, గతంలో వేడికి సంబంధించిన మరణాల మధ్య ఉన్న సంబంధాల ఆధారంగా రూపొందించిన నమూనా అంచనా మాత్రమే. వాస్తవంగా ఎంతమంది మరణిస్తారో ఇది కచ్చితంగా చెప్పడం లేదు. ఎల్‌నినో అంటే పసిఫిక్ మహాసముద్రంలోని మధ్య, తూర్పు ప్రాంతాల్లో సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు అసాధారణంగా పెరగడం. దీనివల్ల ప్రపంచవ్యాప్తంగా గాలుల దిశ, వర్షపాతం, ఉష్ణోగ్రతల్లో మార్పులు వస్తాయి. ఈసారి ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉండవచ్చని కొందరు నిపుణులు భావిస్తున్నారు. ప్రపంచ వాతావరణ సంస్థ (డబ్ల్యూఎంఓ) కూడా ఈ ఏడాది ఎల్‌నినో బలంగా ఉందని, డిసెంబర్‌లో గరిష్ఠ స్థాయికి చేరే అవకాశం ఉందని హెచ్చరించింది. దీని ప్రభావాలు 2027 ప్రారంభం వరకు కొనసాగవచ్చని అంచనా. కొత్త ట్రాకర్ అంచనాల ప్రకారం.. అక్టోబర్ నుంచి వచ్చే ఏడాది మార్చి వరకు ప్రపంచవ్యాప్తంగా అధిక వేడి కారణంగా సాధారణ స్థాయికి మించి సుమారు 3.73 లక్షల మరణాలు సంభవించే అవకాశం ఉంది. ఈ ఆరు నెలల కాలంలో నైజీరియాలో 56 వేల మరణాలు, భారత్‌లో 55 వేల మరణాలు సంభవించవచ్చని అంచనా. ఇండోనేషియాలో 29 వేలు, బ్రెజిల్‌లో 19 వేల మరణాలు సంభవించే ప్రమాదం ఉందని ట్రాకర్ పేర్కొంది. అయితే ఈ అంచనాలు మరణాలు తప్పనిసరిగా జరుగుతాయని చెప్పడం లేదు. ముందస్తు హెచ్చరికలు, తాగునీటి సదుపాయాలు, చల్లదనం కల్పించే కేంద్రాలు, బయట పనిచేసే కార్మికులకు రక్షణ, ఆరోగ్య సేవలను మెరుగుపరచడం ద్వారా ప్రాణనష్టాన్ని తగ్గించవచ్చని పరిశోధకులు సూచిస్తున్నారు.

మహువా మొయిత్రా పిటిషన్ కొట్టివేత

దేశ ఆర్థిక మార్కెట్లలో పెట్టుబడులకు సంబంధించి సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఆల్టర్నేటివ్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్స్, ఫారిన్ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్ల పోర్ట్‌ఫోలియోలు, వాటి అసలు లబ్ధిదారుల వివరాలను బహిర్గతం చేయాలని సెబీని ఆదేశించలేమని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ మేరకు ఎంపీ మహువా మొయిత్రా దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ ఆర్.మహదేవన్, జస్టిస్ డి.కె.ఉపాధ్యాయలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం కొట్టివేసింది. ఒక ఎంపీగా ఈ అంశాన్ని పార్లమెంటులో ఎందుకు లేవనెత్తలేదని, అక్కడ ఎందుకు చర్చ కోరలేదని ధర్మాసనం ప్రశ్నించింది. పెట్టుబడిదారుల వివరాలను బహిర్గతం చేయటానికి ప్రస్తుతం చట్టపరమైన వ్యవస్థ కానీ ఫ్రేమ్‌వర్క్ లేదని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. ఇందుకోసం కోర్టు ఒక కొత్త నియంత్రణ ఫ్రేమ్‌వర్క్‌ను సృష్టించాల్సి ఉంటుందని, రాజ్యాంగంలోని ఆర్టికల్ 32 కింద తనకు ఉన్న అధికార పరిధిని ఉపయోగించి కోర్టు అలాంటి పనిని చేయలేదని చెప్పింది. అయినా సెబీకి ఆదేశాలు ఇవ్వొచ్చని పిటిషనర్ తరఫు న్యాయవాదులు తెలిపారు. ఈ ఫండ్స్ వెనక ఉన్న అసలు వ్యక్తులు కంపెనీల షేర్ల విలువను అమాంతం పెంచి అమాయక పెట్టుబడిదారులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. అందువల్ల అసలు లబ్ధిదారుల వివరాలు వెల్లడించేలా ఆదేశించాలని కోరారు. కంపెనీల్లో జరుగుతున్న భారీ పెట్టుబడుల వెనుక ఎవరున్నారో తెలుసుకునే హక్కు సాధారణ పెట్టుబడిదారులకు ఉండాలని అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా విదేశీ సంస్థల ద్వారా అస్పష్టమైన మార్గాల్లో పెట్టుబడులు వచ్చినప్పుడు ఇది మరింత ముఖ్యమని పిటిషనర్ తరఫు న్యాయవాది ప్రశాంత్ భూషణ్ వాదించారు. అపారదర్శక ఆర్థిక సాధనాల ద్వారా స్టాక్ మార్కెట్‌ను తారుమారు చేసే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. సెబీ అనేది సెక్యూరిటీ మార్కెట్లను నియంత్రించే సంస్థ అని, ఏఐఎఫ్, ఎఫ్‌పీఐల కార్యకలాపాలను పర్యవేక్షించడం దాని బాధ్యత అని పేర్కొన్నారు. అయితే, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా అంతిమ లబ్ధిదారుల వివరాలను వెల్లడించడం అవసరమని కోర్టు భావిస్తే, మార్కెట్‌లోని పెట్టుబడుల వెనుక ఎవరున్నారో పౌరులు తెలుసుకునేందుకు వీలుగా ఆదేశించవచ్చని భూషణ్ కోర్టుకు చెప్పారు. ఈ సమస్య కేవలం సెబీ వద్ద సమాచారం ఉండటం లేదా లేకపోవడానికి సంబంధించినది మాత్రమే కాదన్నారు. షేర్లను ఎవరు కొనుగోలు చేస్తున్నారు, విక్రయిస్తున్నారు? ఆ పెట్టుబడుల వల్ల అంతిమంగా ఎవరు లబ్ధి పొందుతున్నారు

భయం వద్దు.. ఆదుకుంటాం!

-మొదటిపేజీ తరువాయి

క్షేత్రస్థాయిలో పర్యటిస్తేనే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, జరిగిన నష్టం గురించి వాస్తవ పరిస్థితులు తెలుస్తాయని పేర్కొన్నారు. అందుకే నేరుగా ప్రభావిత ప్రాంతాలకు వచ్చి పరిస్థితిని పరిశీలించినట్లు తెలిపారు.

చెట్టుకు రూ.1,500 పరిహారం

తుపాన్ కారణంగా నష్టపోయిన రైతులకు సహాయం అందిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. దెబ్బతిన్న ఒక్కో కొబ్బరిచెట్టుకు రూ.1,500, ఆయిల్‌పామ్ చెట్టుకు కూడా రూ.1,500 చొప్పున పరిహారం అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పంటలు, తోటలు, ఇతర ఆస్తులకు జరిగిన నష్టాన్ని అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి అంచనా వేయాలని సూచించారు. నష్టపోయిన రైతులకు సహాయం అందించే ప్రక్రియలో జాప్యం జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయంపై ఆధారపడి జీవించే కుటుంబాలకు తగిన భరోసా కల్పించడం ప్రభుత్వ బాధ్యతని పేర్కొన్నారు.

బాధితులకు బియ్యం, నిత్యావసర సరుకులు

పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందిన కుటుంబాలు తిరిగి తమ ఇళ్లకు వెళ్లే సమయంలో సహాయం అందిస్తామని చంద్రబాబు తెలిపారు. ఒక్కో కుటుంబానికి 25 కిలోల బియ్యం, నిత్యావసర సరుకుల ప్యాకెట్‌తో పాటు ఖర్చుల కోసం నగదు అందించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. తుపాన్ కారణంగా ఇళ్లు, నివాస ప్రాంతాలు దెబ్బతిన్నవారికి అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రజలు సాధారణ జీవనానికి తిరిగి చేరుకునే వరకు సహాయక చర్యలు కొనసాగించాలని స్పష్టం చేశారు. పునరావాస కేంద్రాల్లో తాగునీరు, ఆహారం, ఇతర అవసరమైన సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని అధికార యంత్రాంగానికి సూచించారు.

విద్యుత్ పునరుద్ధరణకు ప్రత్యేక చర్యలు

కోనసీమ జిల్లాలో తుపాన్ కారణంగా సుమారు 8 వేల విద్యుత్ స్తంభాలు నేలకొరిగినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలను తిరిగి ఏర్పాటు చేసి, వీలైనంత త్వరగా విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని ఆదేశించారు. విద్యుత్ శాఖ సిబ్బంది నిరంతరం పనిచేస్తూ పరిస్థితిని చక్కదిద్దాలని సూచించారు. పునరుద్ధరణ పనులకు అదనపు సిబ్బంది అవసరమవడంతో తెలంగాణ ప్రభుత్వంతో మాట్లాడి వెయ్యి మంది సిబ్బందిని పంపాలని కోరినట్లు తెలిపారు.



అవసరమైతే కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి కూడా సిబ్బందిని రప్పిస్తామని వెల్లడించారు. విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడకుండా పునరుద్ధరణ పనులను ప్రాధాన్య క్రమంలో చేపట్టాలని అధికారులకు సూచించారు.

దెబ్బతిన్న నివాసాల పునరుద్ధరణకు ఆదేశాలు

తుపాన్ ప్రభావంతో దెబ్బతిన్న పాకలు, నివాసాలను పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇళ్లు దెబ్బతిని ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు అవసరమైన సహాయం అందించాలన్నారు. ప్రజలకు తక్షణ ఉపశమనం కలిగించే పనులను ముందుగా చేపట్టి, అనంతరం ఇతర పునరుద్ధరణ కార్యక్రమాలను పూర్తి చేయాలని సూచించారు.

మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి సూచన

పర్యటన సందర్భంగా పలువురు మత్స్యకారులు తమ పడవల రిజిస్ట్రేషన్ లేకపోవడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై స్పందించిన చంద్రబాబు, సమస్యను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు సూచించారు. తుపాన్ కారణంగా ఉపాధి కోల్పోయిన మత్స్యకారుల సమస్యలను కూడా పరిశీలించి పరిష్కార మార్గాలు చూపాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

ఏడుగురి మృతి.. సహాయక చర్యలపై దృష్టి

తుపాన్ సమయంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నప్పటికీ దురదృష్టవశాత్తూ ఏడుగురు ప్రాణాలు కోల్పోయారని చంద్రబాబు తెలిపారు. ఇలాంటి ప్రకృతి విపత్తుల సమయంలో ప్రజల ప్రాణాలను కాపాడటం, నష్టాన్ని తగ్గించడం ప్రభుత్వానికి అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. తుపాన్లు రావడం లేదని, ప్రభుత్వం అతిగా జాగ్రత్తలు తీసుకుంటోందని విమర్శించే విషయాలను పట్టించుకోవాల్సిన అవసరం లేదని అధికారులకు సూచించారు. ప్రజల రక్షణ, సహాయక చర్యలపైనే దృష్టి పెట్టాలని స్పష్టం చేశారు.

కేంద్ర బృందాల పర్యటన

తుపాన్ ప్రభావిత ప్రాంతాల్లో జరిగిన నష్టాన్ని పరిశీలించేందుకు కేంద్ర బృందాలు శుక్రవారం పర్యటించనున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. కేంద్ర బృందాలు క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించి నష్టాన్ని అంచనా వేయనున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం కూడా నష్టం వివరాలను సేకరించి అవసరమైన నివేదికలను సిద్ధం చేస్తోందని వెల్లడించారు. తుపాన్ కారణంగా నష్టపోయిన రైతులు, మత్స్యకారులు, ఇతర బాధిత కుటుంబాలకు సహాయం అందించడంతో పాటు విద్యుత్ సరఫరా, నివాసాలు, మౌలిక సదుపాయాల పునరుద్ధరణను వేగవంతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని చంద్రబాబు తెలిపారు.

పరిశ్రమలకు ఫుల్ జోష్

-మొదటిపేజీ తరువాయి

విస్తరణతో రాష్ట్రంలో పారిశ్రామిక, ఆర్థిక కార్యకలాపాలకు ఊతమిచ్చే నిర్ణయాలు తీసుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన వర్చువల్?గా జరిగిన మంత్రివర్గ సమావేశంలో 48 అజెండా అంశాలకు ఆమోదం తెలిపింది. ఈ భేటీలో రాజధాని నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అమరావతి ప్రభుత్వ సముదాయంలోని జీఏడీ టవర్‌లో విద్యుత్, శీతలీకరణ, అగ్నిమాపక భద్రత, లిఫ్టులు, ఫైర్ అలారాలు, పబ్లిక్ అడ్రస్ వ్యవస్థ, ప్లంబింగ్ తదితర హైసైడ్ మెకానికల్, ఎలక్ట్రికల్, ప్లంబింగ్ పనులకు రూ. 448.31 కోట్ల టెండర్‌కు ఆమోదం తెలిపారు. టవర్లు 1, 2లో ఇదే తరహా పనులకు రూ. 768.89 కోట్లు, టవర్లు 3, 4లో పనులకు రూ. 708.12 కోట్ల కాంట్రాక్టు ప్రతిపాదనలకు ఆమోదముద్ర వేశారు. మూడు పనుల మొత్తం కాంట్రాక్టు విలువ దాదాపు 19వందల 25.33 కోట్లు. పన్నులు, సుంకాలు అదనం. అత్యల్ప టెండర్‌దారుల బిడ్లను ఆమోదించి పనులు అప్పగించేందుకు ఏజీఐసీఎల్? మేనేజింగ్ డైరెక్టర్‌కు అధికారం కల్పించే ప్రతిపాదనకు ఆమోదం లభించింది.

పారిశ్రామిక అభివృద్ధి విధానం 4.0:

డిజిటల్ మౌలిక సదుపాయాల అభివృద్ధిలో భాగంగా విశాఖపట్నం జిల్లా అడవివరం, ముడసర్లోవ ప్రాంతాల్లో జీవీఎంసీకి చెందిన 5.84 ఎకరాల భూమిని విజాగ్ హైపర్‌స్కేల్ డేటా సెంటర్ పార్క్ లిమిటెడ్‌కు లీజుకు ఇచ్చే ప్రతిపాదనకు ఆమోదం లభించింది. అదానీ ఇన్‌ఫ్రా ఇండియా అనుబంధ సంస్థ అయిన ఈ కంపెనీకి ప్రత్యేక రాయితీలు కల్పించారు. విజయనగరం జిల్లా శ్రీరాంపురంలో స్టీల్ ఎక్స్ఛేంజ్ ఇండియా లిమిటెడ్‌కు 5 వేల194 కోట్ల పెట్టుబడితో ఏడాదికి పది లక్షల టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో ప్లాంటు ఏర్పాటు, మూడు వేల మందికి ఉపాధి కల్పించే ప్రాజెక్టుకు రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి విధానం 4.0 కింద ప్రత్యేక ప్రోత్సాహకాలు కల్పించే ప్రతిపాదనకు ఆమోదం లభించింది. రెనైసాన్స్ సోలార్ అండ్ ఎలక్ట్రానిక్ మెటీరియల్స్ సంస్థకు 91.10 ఎకరాలు కేటాయించి, 3 వేల 700 కోట్ల పెట్టుబడితో 5 గిగావాట్ల సామర్థ్యం కలిగిన సమీకృత సిలికాన్ క్రిస్టల్, వేఫర్ తయారీ కేంద్రం ఏర్పాటు ప్రతిపాదనకు గ్రీన్ సిగ్నల్ వచ్చింది. రామ్‌కో సిమెంట్స్ వాణిజ్య ఉత్పత్తి ప్రారంభ గడువు సవరణ, అదనపు ప్రోత్సాహకాలు, తొమ్మిది సంస్థలకు ఎర్లీ బర్డ్ ఇన్సెంటివ్ పథకం కింద మూలధన రాయితీల మంజూరు వంటి ప్రతిపాదనలకు క్యాబినెట్ ఆమోదం లభించింది. శ్రీ సిమెంట్‌కు వైఎస్సార్ కడప జిల్లా జమ్మలమడుగు మండలం ఎస్.ఉప్పలపాడులో 452 ఎకరాలు, జై రాజ్ ఇస్పాత్‌కు కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం గుట్టపాడులో 418.55 ఎకరాలు కేటాయించే



ప్రతిపాదనలకూ ఒకే చెప్పారు. పెట్టుబడుల ప్రోత్సాహక మండలిలో తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగా వివిధ పరిశ్రమలకు భూకేటాయింపులకు ఆమోదం తెలిపారు. నెల్లూరు జిల్లా మర్రిపాడు మండలం అల్లంపాడులో సన్‌సైన్ ఎనర్జిటిక్స్‌కు 455.91 ఎకరాలు, మునీష్ డిఫెన్స్ సొల్యూషన్స్‌కు దుత్తలూరు ప్రాంతంలో 250 ఎకరాలు, ఆదిత్య ప్రెసిటెక్‌కు 300 ఎకరాలు, జాక్సన్ సోలార్ ఇంటిగ్రేటెడ్‌కు కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం మీడివేములలో 290 ఎకరాలు ఇందులో ఉన్నాయి.

ఏపీఐఐసీకి బదిలీ ప్రతిపాదనకు గ్రీన్ సిగ్నల్

కర్నూలు జిల్లా ఓర్వకల్లులో రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ ప్యాకేజ్డ్ శీతల పానీయాలు, జ్యూస్‌లు, ప్యాకేజ్డ్ తాగునీటి తయారీ కేంద్రం ఏర్పాటు కోసం రూ.2,606 కోట్ల సవరించిన పెట్టుబడి ప్రతిపాదనకు ఆమోదం లభించిశీది. రక్షణ పరిశ్రమలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా ఏపీఐఐసీ ఆధ్వర్యంలో సామగ్రి, క్లస్టర్ భూముల కేటాయింపు నిబంధనలకు ఆమోదం దక్కింది. ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం వేదాద్రిలో 713.04 ఎకరాల ప్రభుత్వ భూమిని మార్కెట్ విలువ ఆధారంగా ఏపీఐఐసీకి బదిలీ చేసే ప్రతిపాదనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.

ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ల రంగాల విస్తరణకు సంబంధించిన ప్రతిపాదనలకూ మంత్రివర్గం ఆమోదం లభించింది. అమరావతి క్వాంటమ్ వ్యాలీ పరిధిలో సుమారు 250 ఎకరాల్లో క్వాంటమ్ హార్డ్‌వేర్ తయారీ పార్కు ఏర్పాటు, అవసరమైన బడ్జెట్ సహకారం అందించే ప్రతిపాదనకు కూడా ఆమోదం లభించిశీది. వ్యవసాయ రంగానికి సంబంధించిన ప్రతిపాదనల్లో కృష్ణా జిల్లాలోని మెట్ట ప్రాంతాలకు సాగునీరు అందించే కోటపాడు లిఫ్ట్, చనుబండ, విస్సన్నపేట లిఫ్ట్ పథకాల పనుల కొనసాగింపునకు రూ.698.90 కోట్ల ప్రతిపాదనకు ఆమోదం తెలిపారు. అనంతపురం జిల్లాలోని ఉరవకొండ నియోజకవర్గంలో కమ్యూనిటీ లిఫ్ట్ కమ్ డ్రిప్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనుల కొనసాగింపునకు కూడా ఆమోదం లభించిశీది. విద్యుత్ ఉత్పత్తి సంస్థల ఆర్థిక అవసరాలకు సంబంధించిన ప్రతిపాదనలకూ మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

రాయలసీమ స్టీల్ సంస్థకు 2029 అక్టోబరు వరకు తాత్కాలిక, చార్జీ విధానంలో ఏటా 0.025 టీఎంసీల నీటిని కేటాయించే ప్రతిపాదనకు కూడా ఆమోదం దక్కింది. రోజుకు గరిష్ఠంగా 2,000 ఘనపు మీటర్ల నీటి అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నారు.

మరో బయోగ్యాస్ ప్లాంటు

రాష్ట్ర సమగ్ర స్వచ్ఛ ఇంధన విధానం--2024 కింద బయోగ్యాస్, పవన విద్యుత్, పవన--సౌర హైబ్రిడ్ ప్రాజెక్టులకు ప్రోత్సాహకాలు కల్పించే ప్రతిపాదనలకు క్యాబినెట్ లో ఆమోదం తెలిపారు. చిత్తూరు జిల్లా విజయపురం మండలం కలియంబాక్కంలో ఐరా బయోఎనర్జీ రోజుకు 12 టన్నుల సామర్థ్యంతో కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంటు ఏర్పాటు చేయనుంది. ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలం తాడువాయిలో ఆంధ్రా షుగర్స్ రోజుకు పది టన్నుల సామర్థ్యంతో మరో బయోగ్యాస్ ప్లాంటు ఏర్పాటు చేయనుంది. ఈ రెండు ప్రాజెక్టులకు విధానం ప్రకారం ప్రోత్సాహకాలు కల్పించే ప్రతిపాదనలకు ఆమోదం లభించింది.

కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలం కడివెల్లి, సమీప గ్రామాల్లో విండోరా ఎనర్జీకి 500 మెగావాట్ల పవన విద్యుత్ ప్రాజెక్టు కేటాయింపునకు ఆమోదం తెలిపారు. వివిధ జిల్లాల్లో పారిశ్రామిక పార్కులు, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల పార్కుల ఏర్పాటుకు ప్రభుత్వ భూములను ఏపీఐఐసీకి బదిలీ చేసే ప్రతిపాదనలకు ఆమోదం లభించిశీది. ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలం సోమరాజుపల్లిలో ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని కొండపి నియోజకవర్గంలోని మత్స్యకార బాలికల కోసం శాశ్వత పాఠశాల భవనం, వసతి గృహం నిర్మించేందుకు ఉచితంగా కేటాయించే ప్రతిపాదనకు ఆమోదం తెలిపారు.

పర్యాటక, ఆతిథ్య రంగాల్లో పెట్టుబడులకు సంబంధించిన ప్రతిపాదనలకూ మంత్రివర్గం ఆమోదం తెలిపింది. కాకినాడలో లాలా ల్యాండ్ వాటర్ అండ్ అమ్యూజ్‌మెంట్ పార్కు అభివృద్ధికి మాన్ ప్రకృతి గ్రూప్స్‌కు ప్రోత్సాహకాలు కల్పించాలన్న రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సిఫారసులకు ఆమోదం లభించిశీది. అనంతపురంలో రాయల్ ఆర్కిడ్స్ బ్రాండ్ కింద ఫోర్‌స్టార్ హోటల్ ఏర్పాటు కోసం స్కై రిట్రీట్స్ సంస్థకు ప్రోత్సాహకాలు అందించే ప్రతిపాదనకూ ఆమోదం దక్కింది. 2026--27 ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్‌లో ధాన్యం సేకరణ కార్యకలాపాలకు సంబంధించి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఆమోదించే అంశానికి మంత్రివర్గం ఆమోదం లభించింది. నీతి ఆయోగ్ 11వ పాలక మండలి సమావేశంలోని కార్యాచరణ నివేదికను మంత్రివర్గం పరిశీలించింది. అర్నబ్ తుపానుకు సంబంధించిన పరిస్థితులపై రియల్ టైమ్ గవర్నెన్స్ శాఖ రూపొందించిన నివేదికనూ సమావేశంలో చర్చించారు.

ప్రపంచ జూనియర్ సాఫ్ట్ టెన్నిస్‌లో వైశాలికి కాంస్య పతకం

విజయవాడ స్పోర్ట్స్,




చైనాలోని జింగ్‌షాన్‌లో అక్టోబర్ 26 నుంచి జరుగుతున్న ఐదో ప్రపంచ జూనియర్ సాఫ్ట్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్--2026లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన క్రీడాకారిణి ఏ.ఎస్. వైశాలి కాంస్య పతకం సాధించింది. బాలికల వ్యక్తిగత డబుల్స్ విభాగంలో విజయవాడకు చెందిన వైశాలి, తమిళనాడుకు చెందిన తనికా తాయుమానవన్‌తో కలిసి అద్భుత ప్రదర్శన చేసి పతకాన్ని సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) చైర్మన్ అనిమిని రవినాయుడు వైశాలిని అభినందించారు. అంతర్జాతీయ వేదికపై భారతదేశం తరపున పోటీపడి పతకం సాధించడం గర్వకారణమని పేర్కొన్నారు. క్రీడాకారిణులు ప్రదర్శించిన కృషి, పట్టుదల, అంకితభావం యువతకు, ముఖ్యంగా యువ క్రీడాకారిణులకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి దేశానికి, ఆంధ్రప్రదేశ్‌కు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ చైర్మన్ డా. డి. నవీన్ కుమార్, ప్రధాన కార్యదర్శి డి. దిలీప్ కుమార్, అధ్యక్షుడు వి. శ్రీనుబాబు, కోశాధికారి బి. నీరజతో పాటు వివిధ జిల్లాల సాఫ్ట్ టెన్నిస్ సంఘాల ప్రతినిధులు వైశాలికి అభినందనలు తెలిపారు.

తుపాను బాధితులకు అండగా నిలవండి

-మొదటిపేజీ తరువాయి

కనిపిస్తోంది. ప్రభుత్వం విపత్తులను ఆదాయ వనరుగా మార్చుకోవాలనుకుంటోంది' అని విమర్శించారు. సోనా మసూరి బియ్యం ధర కేజీ రూ.90 దాటిందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వంలోని కీలక నేతలే బియ్యం ధరల పెరుగుదలకు కారణమని ఆరోపించారు. 'మంత్రి పయ్యావుల బియ్యంకుడు సహా టీడీపీ నేతలు బియ్యాన్ని మార్కెట్లోకి రానీయకుండా బ్లాక్ చేసి, ఎక్స్‌పోర్టు చేస్తున్నారు. విపత్కర పరిస్థితుల్లోనూ బియ్యం మాఫియాను ప్రోత్సహిస్తున్నారు' అని జగన్ వ్యాఖ్యానించారు. తుపాను కారణంగా వరి, ఆక్వా, పండ్ల తోటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, ఈ క్లిష్ట సమయంలో బాధితులకు తోడుగా నిలవాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ధాన్యం సేకరణలో రైతులకు అండగా ఉంటూ, ప్రతి గింజనూ ప్రభుత్వం కొనుగోలు చేసేలా ఒత్తిడి తీసుకురావాలని జగన్ స్పష్టం చేశారు.

రెబల్ అభ్యర్థులపై వెంటనే వేటు వేయండి



అమరావతి

ఎన్డీఏ కూటమి నిర్ణయాలకు వ్యతిరేకంగా పోటీ చేస్తున్న రెబల్ అభ్యర్థులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించినట్లు సమాచారం. పొత్తు ధర్మాన్ని ఎలాంటి పునరాలోచన లేకుండా పాటించాలని, కూటమి అభ్యర్థులకు వ్యతిరేకంగా బరిలో నిలిచిన వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని ఆయన స్పష్టం చేసినట్లు తెలిసింది. రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఈ అంశంపై చర్చ జరిగినట్లు సమాచారం.

సీట్ల సర్దుబాటుపై చర్చ

ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. తాను, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ కలిసి చర్చలు జరిపి సీట్ల సర్దుబాటు ప్రక్రియను పూర్తి చేశామని పేర్కొన్నట్లు సమాచారం. ఈ నిర్ణయం ద్వారా ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు, నాయకులకు కూటమి ఐక్యతపై స్పష్టమైన సందేశం ఇచ్చామని వివరించినట్లు తెలిసింది. కూటమి తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులకు మద్దతుగా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించినట్లు సమాచారం.

కూటమి అభ్యర్థులకే మద్దతు ఇవ్వాలి

ఓటర్లు వ్యక్తిగత అభ్యర్థులను మాత్రమే కాకుండా ఎన్డీఏ కూటమి నిర్ణయాన్ని పరిగణనలోకి తీసుకోవాలని చంద్రబాబు కోరినట్లు తెలిసింది. గత రెండున్నరేళ్లుగా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజల నుంచి మద్దతు లభిస్తోందని ఆయన పేర్కొన్నట్లు సమాచారం. కూటమి భాగస్వామ్య పార్టీల మధ్య కుదిరిన అవగాహనకు అనుగుణంగా నాయకులు వ్యవహరించాలని, సీట్ల సర్దుబాటు నిర్ణయాలకు విరుద్ధంగా పోటీ చేయడం వల్ల రాజకీయ సమన్వయానికి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించినట్లు తెలిసింది.

సమన్వయానికి ప్రాధాన్యం

ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పందిస్తూ.. ముగ్గురు నేతలు కలిసి తీసుకున్న నిర్ణయంపై ప్రజలు, కార్యకర్తల నుంచి సానుకూల స్పందన వచ్చిందని తెలిపినట్లు సమాచారం. కూటమి భాగస్వామ్య పార్టీల నాయకులు పరస్పర సహకారంతో ముందుకు సాగాల్సిన అవసరాన్ని ఆయన ప్రస్తావించినట్లు తెలిసింది.

మంత్రులకు అదనపు బాధ్యతలు

మంత్రులు తమ నియోజకవర్గాలకే పరిమితం కాకుండా, తమకు కేటాయించిన జిల్లాల ఇన్‌ఛార్జి బాధ్యతలను కూడా సమర్థంగా నిర్వహించాలని చంద్రబాబు ఆదేశించినట్లు సమాచారం. ఎన్డీఏ అభ్యర్థుల విజయానికి సమన్వయంతో కృషి చేయాలని, కూటమి నేతల మధ్య తలెత్తే సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించాలని సూచించినట్లు తెలిసింది. ఎన్నికల సమయంలో స్థానిక నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయం కీలకమని పేర్కొన్నట్లు సమాచారం.

స్థానిక ఎన్నికలకు ముందస్తు సన్నద్ధత

జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల అనంతరం పంచాయతీ, సహకార సంఘాల ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నందున ఇప్పటి నుంచే సన్నద్ధం కావాలని ముఖ్యమంత్రి సూచించినట్లు తెలిసింది. ఎన్నికలకు సంబంధించిన వివాదాలు లేదా సమస్యలు తలెత్తితే ఆలస్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని మంత్రులకు దిశానిర్దేశం చేసినట్లు సమాచారం. పార్టీ నిర్ణయాలను ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకునే విషయంలో ఉపేక్ష ఉండదని స్పష్టం చేసినట్లు తెలిసింది. కూటమి భాగస్వామ్య పార్టీల మధ్య కుదిరిన సీట్ల సర్దుబాటును అమలు చేయడం, రెబల్ అభ్యర్థుల అంశాన్ని పరిష్కరించడం, స్థానిక స్థాయిలో సమన్వయాన్ని పెంచడం వంటి అంశాలపై మంత్రివర్గ సమావేశంలో చర్చ జరిగినట్లు సమాచారం.

swarna sagaram_Swarna sagaram.qxd 10/29/2026 10:33 PM Page 1

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు పోలవరం విద్యార్థులు తేజస్వినిని నవదీప్ లు ఎంపిక.

విద్యార్థులను అభినందించిన ప్రధానోపాధ్యాయులు, గ్రామస్తులు

స్వర్ణ సాగరం పూతలపట్టు అక్టోబర్ 29





తిరుపతి లోని తారకరామ స్టేడియంలో నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఉమ్మడి చిత్తూరు జిల్లా జట్టు అథ్లెటిక్స్ ఎంపిక పోటీలలో పూతలపట్టు మండలం పోలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తేజస్వినిని, నవదీప్ లు అద్భుత ప్రతిభ కనపరిచారు. 14 సంవత్సరముల లోపు బాలికల హై జంప్ విభాగంలో 8వ తరగతి విద్యార్థిని తేజస్వినిని బంగారు పతకం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించినట్లు, మరియు 17 సంవత్సరముల లోపు బాలుర విభాగం హ్యామర్ త్రో ఈవెంట్ నందు పదవ తరగతి విద్యార్థి నవదీప్ రజిత పథకం సాధించి త్వరలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు సురేష్ తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు చదువు తోపాటు క్రీడల్లో రాణించడం ఎంతో గర్వకారణం అన్నారు. ఈ పోటీలలో తేజస్వినిని, నవదీప్ లు ఉత్తమ ఫలితాలు సాధించేలా ప్రోత్సహించి ప్రత్యేక శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు పాదిరి కిరణ్ కుమార్ ని ఎస్ఎంసి చైర్ పర్సన్ గాయత్రి, ప్రధానోపాధ్యాయులు, పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు, బోధన, బోధనేతర సిబ్బంది మరియు గ్రామస్తులు అభినందించారు.

తోటపల్లి గూడూరు మండల జిల్లా పరిషత్ ప్రాదేశికం మండలపరిషత్ప్రాదేశికాలకు"గట్టి"పోటీలు

"సర్పంచ్"ఎన్నికలకు ముందుగా "రిహార్సల్స్ "

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం అక్టోబర్ 29

తోటపల్లి గూడూరు మండలం జిల్లా పరిషత్ ప్రాదేశికం అదేవిధంగా మండల పరిషత్ ప్రాదేశికాల కు ప్రధానంగాటిడిపి వైకాపా నుంచి గట్టి పోటీ కి సిద్ధమవు తున్నారు.దీని ద్వారా వచ్చే ఫలితాలు రానున్న గ్రామపంచా యతీ ఎన్నికలకు రిహార్సల్ గా భావించవచ్చు .అధికార పార్టీ టిడిపిరెండున్నర సంవత్సరాల కాలంలో సంక్షేమ అభివృద్ధి తమకు కలిసి వస్తుందన్న ధీమాతో ఉండగా ఆ పార్టీ వ్యతి రేకత తమకు కలిసి వస్తుందన్న ఆలోచనలోవైకాపా నేతలు న్నారు.తోటపల్లి గూడూరు జిల్లా పరిషత్ ప్రాదేశికానికి జానా రజిని టిడిపి నుంచి వైకాపా నుంచి మన్నెం శివకుసుమాంబ 14 ప్రాదేశికాల నుంచి వరుసగా మల్లికార్జునపురం టిడిపి నుంచి కత్తి మమత వైకాపా నుంచి నెల్లూరు రాజేశ్వరి వరకవిపూడి టిడిపి నుంచి గెద్దే బాబులు వైకాపా నుంచినలబాయ్ గోపి వెంకన్న పాలెంటిడిపి నుంచి చింతా దీప్తి వైకాపా నుంచి చింతాకేశవమ్మకోడూరు1 టిడిపి నుంచి బూదూరు శ్రీనివాసులు వైకాపా నుంచి ఊటుకూరు ధర్మదేవ్ వరిగొండ 1 టిడిపినుంచి పేరం శోభారాణి వైకాపా నుంచి గోనెలక్ష్మి ఈదూరుటిడిపి నుంచివెంపులూరు మనోహర్ వైకాపా నుంచి ఉప్పల రమేష్తోటపల్లి గూడూరుటిడిపి నుంచి మన్నెంవిమల వైకాపా నుంచి అన్నం భారతిసౌత్ ఆములూరు టిడిపినుంచి జానా సుదర్శనమ్మవైకాపా నుంచి రంగినేని లేఖ్య నరుకూరు టిడిపి నుంచి మనుబోలుమౌనిక వైకాపా నుంచి వేగూరు లక్ష్మిఇసకపాలెం టిడిపినుంచి ఇంగిలాల నిర్మలమ్మవైకాపా నుంచి తిరువళ్లూరు లక్ష్మిపేడూరు టిడిపినుంచి గండవరం సోమశేఖర రెడ్డి వైకాపా నుంచి తూపిలి ఉదయ్ కుమార్ రెడ్డికోడూరు 2టిడిపి నుంచి కావల్ రెడ్డి శ్యాంసుందర్ రెడ్డి వైకాపా నుంచి దువ్వూరు సుధీర్ రెడ్డివరిగొండ 2టిడిపి నుంచి జానా జగదీష్ కుమార్ వైకాపా నుంచి జానా శేషుబహుజన సమాజ్ పార్టీ నుంచి నరుకూరులో ఈదూరుతులసి పేడూరు నుంచిపాలెపు రమేష్ పాలెపు రమేష్వరిగొండనుంచి స్వతంత్ర అభ్యర్థి ఉండ్రాళ్ళ శ్రీనివాసులు తమ తమ బలాబలాలను పరీక్షించుకునేందుకు సిద్ధమవుతున్నారు

ఎన్నికల పోలింగ్ జరిగే ప్రాంతంలో సిఐ



ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన సీఐ

ఐరాల, స్వర్ణ సాగరం అక్టోబర్ 29

ఐరాల మండలం,ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నేపథ్యంలో కల్లూరు సీఐ వరప్రసాద్‌రావు, ఎస్ఐ జయశ్రీ గురువారం మండలంలోని 35 ఎర్రం పల్లి, నాగం వాండ్లపల్లి , ఐరాల ప్రాంతాల్లో పోలింగ్ జరిగే ప్రదేశాలను సందర్శించి పరిశీలించారు.ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవాల్సిన భద్రతా చర్యలను పరిశీలించారు. ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లు చేపడతామని సీఐ వరప్రసాద్‌రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ జయశ్రీ సిబ్బంది పాల్గొన్నారు.





కడూరు క్రాస్--సత్యవేడు రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి

1100కు ఫిర్యాదు చేసిన వాహన చోదకుడు కిరణ్



వరదయ్యపాలెం,స్వర్ణ సాగరం అక్టోబర్ 29,

తిరుపతి జిల్లా, వరదయ్యపాలెం మండలం, కడూరు క్రాస్ నుంచి సత్యవేడు వెళ్లే రహదారిపై గుంతలు ఏర్పడటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గర్భిణీ స్త్రీలు, వృద్ధులు, పారిశ్రామిక ప్రాంతాల్లో పనిచేసే కార్మికులు నిత్యం అవస్థలు పడుతున్నారు. ఈ నేపథ్యంలో రహదారికి తక్షణమే మరమ్మతులు చేపట్టి, ప్రయాణికులకు సురక్షితమైన ప్రయాణ సౌకర్యం కల్పించాలని వాహనదారులు కోరుతున్నారు. రహదారి సమస్యను వాహన చోదకుడు కిరణ్ ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులో ఉంచిన టోల్ ఫ్రీ నంబర్ 1100కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయగా, ప్రభుత్వం టీపీటీ2026102976 నంబరుతో ఫిర్యాదును నమోదు చేసి, పరిష్కారం కోసం రోడ్లు, భవనాల శాఖ (ఆర్‌అండ్‌బీ) అధికారులకు పంపించింది. అధికారులు త్వరితగతిన స్పందించి రహదారిపై గుంతలను పూడ్చి మరమ్మతులు చేపడతారని ప్రయాణికులు ఆశిస్తున్నారు. ప్రభుత్వం అందించిన 1100 సేవలను సద్వినియోగం చేసుకుని ప్రజా సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన కిరణ్‌ను డీవీఎంసీ సభ్యుడు గుత్తి త్యాగరాజు అభినందించారు. ప్రజలు తమ ప్రాంతాల్లోని సమస్యలను టోల్ ఫ్రీ నంబర్ 1100 ద్వారా ప్రభుత్వానికి తెలియజేసి, పరిష్కారం పొందాలని ఆయన సూచించారు.

మానసిక ఆరోగ్య అవగాహన కార్యక్రమం.



కనిగిరి స్వర్ణ సాగరం అక్టోబర్ 29

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెలిగండ్ల నందు ప్రధానోపాధ్యాయులు షేక్ గౌసియా బేగం డి మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.అనిశ్చిత ప్రపంచంలో మానసిక ఆరోగ్యం ప్రతి స్వరం ముఖ్యమనే ఇతివృత్తంతో ఈ కార్యక్రమం నిర్వహించారు.కెరియర్ అండ్ మెంటల్ హెల్త్ కౌన్సిలర్ చెరుకూరి పద్మ విద్యార్థిని విద్యార్థులకు మానసిక ఆరోగ్యం ఒత్తిడి నిర్వహణ దయ,గౌరవం,వేధింపుల నివారణ అందరితో కలిసి ఉండటం సహాయం కోరడం అనే అంశాల పై అవగాహన ఇచ్చారు.ప్రతి విద్యార్థి స్వరానికి విలువ ఉందని సురక్షితమైన దయగల పాఠశాల వాతావరణం అందరం కలిసి నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థినుల దయగా ఉండండి గౌరవంగా ఉండండి అనే నినాదాలు ప్రదర్శించారు ఈ కార్యక్రమంలోపాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు అందరూ పాల్గొన్నారు

మాదిగ స్టూడెంట్స్ ఫెడరేషన్ (ఎం ఎస్ ఎఫ్)చిల్డ్రన్ విభాగం కమిటీ ఏర్పాటు

మాదిగ విద్యార్థుల ఐక్యత అభివృద్ధి (ఎంఎస్ఎఫ్) లక్ష్యం పలని మాదిగ



స్వర్ణ సాగరం రామకుప్పం అక్టోబర్ 29

మండల పరిధిలోని 89 పెద్దూరు గ్రామంలో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్(ఎం ఎస్ ఎఫ్) చిల్డ్రన్ విభాగం కమిటీ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ చిత్తూరు జిల్లా ఇన్చార్జ్ ధనరాజు పల్లి కిషోర్ మాదిగ సూచనలతో రామకుప్పం మండల యువసేన అధ్యక్షుడు పలని మాదిగ మాట్లాడుతూ 6 తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుకున్న మాదిగల విద్యార్థులతో కమిటీ నిర్మించి విద్యార్థులు ఐక్యత నాయకత్వ లక్షణాలు చైతన్యం పెంపొందించడంతోపాటు విద్యారంగంలో రాణించేలా ప్రోత్సహిం చడమే ఈ కమిటీ ముఖ్య ఉద్దేశమని మాదిగ విద్యార్థులు విద్య పరంగా అభివృద్ధి సాధించి ఉన్నత లక్ష్యానికి చేరుకోవాలని తమ హక్కు పట్ల అవగాహన పెంపొందించుకోవాలని తెలిపారు మరియు రామకుప్పం మండలంలోని మిగతా గ్రామాల్లో కూడా మాదిగ విద్య సమైక్య (ఎం ఎస్ ఎఫ్) కమిటీ ఏర్పాటు కార్యక్రమాన్ని దశలవారీగా పూర్తి చేస్తామని విద్యార్థులను సంఘటితం చేసి భవిష్యత్తులో నాయకులుగా తీర్చిదిద్దేందుకు అన్ని విధాలుగా కృషి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల యువజన అధ్యక్షుడు పలని మాదిగ సురేష్ గోపాల్ శివకుమార్ విష్ణు మురుగేష్ మణికంఠ శ్రీను తదితరులు పాల్గొన్నారు

పూతలపట్టు మండల యూటీఎఫ్ కమిటీ ఏకగ్రీవం



స్వర్ణ సాగరం పూతలపట్టు అక్టోబర్ 29

పూతలపట్టు మండల యుటిఎఫ్ నూతన కార్యవర్గ ఎన్నికలు యుటిఎఫ్ చిత్తూరు జిల్లా ఎన్నికల అధికారి డి. ఏకాంబరం నాయుడు, పరిశీలకులు పార్థసారథి ఆధ్వర్యంలో జరిగింది. యుటిఎఫ్ పూతలపట్టు మండల శాఖ గౌరవాధ్యక్షులుగా జి.చంద్ర,అధ్యక్షులుగా కె.వడివేలు, అసోసియేట్ అధ్యక్షులుగా సి.మునిరత్నం,అసోసియేట్ మహిళా అధ్యక్షురాలుగా శ్రీమతి కె. హేమలత,మండల ప్రధాన కార్యదర్శి డి.యోగేశ్వర్ నాయుడు,కోశాధికారి ఎన్.నాగరాజు ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

RNI : APTEL/26/A2367 OFFICE : 9440352036
SWARNA SAGARAM TELUGU DAILY
స్వరసాగరం
తిరుపతి తెలుగు దినపత్రిక
చిత్తూరు | నెల్లూరు | అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

"జిల్లా అథ్లెటిక్స్ ను" "క్లీన్ స్వీప్" చేసిన "నరసాపురం" పాఠశాల



ఇందుకూరుపేట స్వర్ణ సాగరం అక్టోబర్ 29

100 మీటర్స్...ఫస్ట్ ప్లేస్ సంజన
200 మీటర్స్...ఫస్ట్ ప్లేస్ సంజన
సెకండ్ ప్లేస్ ప్రసన్న ...400 మీటర్స్
ఫస్ట్ ప్లేస్ నాగలక్ష్మి ...600 మీటర్స్
ఫస్ట్ ప్లేస్ నాగలక్ష్మి
తాడ్ ప్లేస్ శశికళ
లాంగ్ జంప్
ఫస్ట్ ప్లేస్ ప్రసన్న
సెకండ్ ప్లేస్ సంజన

నిన్న ఏసి సుబ్బారెడ్డి స్టేడియం లో జరిగిన నెల్లూరు జిల్లా స్థాయి అండర్ 14 ఇయర్స్ బాలికల అథ్లెటిక్స్ పోటీలలో నరసాపురం పాఠశాల విద్యార్థులు అన్ని పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు, నేషనల్ ఇంటర్ డిస్టిక్ జూనియర్ అథ్లెటిక్ మీట్ కు సెలెక్ట్ అయిన విద్యార్థులకు, అండర్ 17 అథ్లెటిక్స్ కు సెలెక్ట్ అయిన విద్యార్థులకు పాఠశాలలో అభినందన సభను ఏర్పాటు చేసి ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు బోధనేతర సిబ్బంది , స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షులు మధు గెలుపొందిన విద్యార్థులను మరియు వారికి తర్ఫీదు ఇచ్చిన వ్యాయమ ఉపాధ్యాయులు షేక్ ముజీర్ ను అభినందించారు. ఈ పోటీలు నవంబర్ నెల 14 మరియు 15 తేదీలలో రాజమండ్రిలో జరగనున్నాయి పై పోటీ లలో కూడా విజయం సాధించాలని విద్యార్థులకు ఆశీస్సులు అందించారు

"న్యూఢిల్లీ" భారతీయ పార్లమెంట్ "వీక్షణకు" కోడూరు గురుకుల కళాశాల బాలికలు

అభినందించిన కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపక సిబ్బంది



తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం అక్టోబర్ 29

సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినం ఈనెల 31 పురస్కరించుకొని PRIDE సంస్థ విద్యాశాఖ యువజన వ్యవహారాల శాఖ సంయుక్త ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని భారతీయ పార్లమెంట్ లో నిర్వహించ నున్న know your leader కార్యక్రమానికి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా తోటపల్లి గూడూరు మండలం కోడూరు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల కళాశాల నుంచి ఇంటర్మీడియట్ బాలికలు నలుగురు డి రాజశ్రీ సిహెచ్ వీణ ఇలిప్పి విష్ణు ప్రియ ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ సిహెచ్ ఎస్తేరమ్మ తెలిపారుప్రైడ్ సంస్థ ద్వారా 2022 నుంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం దేశవ్యాప్తంగా36 మంది బాలికలు భారతీయ పార్లమెంట్ లో know your leader కార్యక్రమానికి హాజరుకానున్నారు ఈ సందర్భంగా పార్లమెంట్ వీక్షణకు ఎంపికైన బాలికలను ప్రిన్సిపాల్ ఎస్తేరమ్మ అధ్యాపక సిబ్బంది అభినందించారు కోడూరు బాలికల కళాశాల నుంచి న్యూఢిల్లీ పార్లమెంటుకు బాలికలు వెళ్లడం పట్ల సర్వత్ర హర్షం వ్యక్తం చేస్తున్నారు

పూలతోట సెగ్మెంట్‌లో జనసేన రెబల్ అభ్యర్థిగా యల్లంపాటి రమణమ్మ!

మండల ఉపాధ్యక్షుడు యల్లంపాటి రిషి తల్లి ఎన్నికల బరిలో..

రేడియో గుర్తుతో ప్రచారం



దొరవారిసత్రం,స్వర్ణ సాగరం,అక్టోబర్ 29:

దొరవారిసత్రం మండలంలోని పూలతోట సెగ్మెంట్‌లో ఎన్నికల సందడి నెలకొంది. జనసేన పార్టీకి చెందిన మండల ఉపాధ్యక్షుడు యల్లంపాటి రిషి తల్లి యల్లంపాటి రమణమ్మ రెబల్ అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలవడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. సెగ్మెంట్ అభివృద్ధే లక్ష్యంగా ప్రజల ముందుకు వెళ్తున్నట్లు ఆమె మద్దతుదారులు వెల్లడించారు.

అభివృద్ధే ప్రధాన లక్ష్యం!...పూలతోట సెగ్మెంట్‌లో ప్రజా సమస్యల పరిష్కారం, స్థానిక అభివృద్ధికి ప్రాధాన్యత కల్పించాలనే లక్ష్యంతో రమణమ్మ పోటీ చేస్తున్నట్లు ఆమె అనుచరులు పేర్కొంటున్నారు. ప్రజల ఆదరణతో ఎన్నికల్లో విజయం సాధించి సెగ్మెంట్ అభివృద్ధికి కృషి చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు.

రేడియో గుర్తుతో ప్రచారం...యల్లంపాటి రమణమ్మకు ఎన్నికల గుర్తుగా రేడియో కేటాయించబడినట్లు ప్రచార పోస్టర్‌లో పేర్కొన్నారు. రేడియో గుర్తును ప్రజల్లోకి తీసుకెళ్తూ, ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునే సమయంలో తన గుర్తును గుర్తుంచుకోవాలని ఆమె మద్దతుదారులు కోరుతున్నారు.

ఎన్నికల బరిలో ఆసక్తికర పరిణామం...జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షుడి కుటుంబం నుంచి రమణమ్మ రెబల్ అభ్యర్థిగా బరిలోకి దిగడం పూలతోట సెగ్మెంట్ రాజకీయాల్లో ఆసక్తిని పెంచింది. రానున్న ఎన్నికల్లో ఓటర్లు ఎలాంటి తీర్పు ఇస్తారనేది స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.ఎన్నికల గుర్తు: రేడియో

swarna sagaram_Swarna sagaram.qxd 10/29/2026 10:33 PM Page 2

పోచారెడ్డి సరసమ్మ మృతదేహానికి ఎమ్మెల్యే సోమిరెడ్డి ఘన నివాళులు



మనుబోలు స్వర్ణ సాగరం

మనుబోలు మండలం కట్టువపల్లి టిడిపి నేత పోచారెడ్డి ముకుంద రెడ్డి తల్లి గారైనసరసమ్మ అనారోగ్యంతో మృతి చెందారు సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే సోమిరెడ్డి గురువారం క ట్టు వపల్లి ఆమెమృతదేహాన్ని సందర్శించి పులమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు ఎమ్మెల్యే తో పాటు పి రామకృష్ణయ్య వెందోటి భాస్కర్ రెడ్డి నందగోపాల్ రెడ్డి మహేంద్ర పి మల్లికార్జున్ రెడ్డి తదితర నాయకులు ఉన్నారు

ముగిసిన పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ



స్వర్ణ సాగరం పూతలపట్టు అక్టోబర్ 29

చిత్తూరు నగరపాలక సంస్థ సాధారణ ఎన్నికలకు సంబంధించి పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ గురువారం సాయంత్రం 5 గం తో ముగిసింది. పోస్టల్ బ్యాలెట్ కోసం చిత్తూరు నగరపాలక కార్యాలయంలో ప్రత్యేక ఫెసిలిటేషన్ సెంటర్ ను ఏర్పాటు చేశారు. చిత్తూరు నగరపాలక పరిధిలో ఓటు హక్కు కలిగి, ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న ఉద్యోగులు, సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకున్నారు. నగరపాలక కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్ లో ఎన్నికల విధుల డ్యూటీ సర్టిఫికెట్, ఓటరు గుర్తింపు కార్డు చూపించి.. తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ జరిగింది. నగరపాలక ఎన్నికల అధికారి, కమిషనర్ నరసింహ ప్రసాద్ ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించారు.

మనుబోలు వైసీపీలో చేరికలు



మనుబోలు స్వర్ణ సాగరం

నెల్లూరు జిల్లా మనుబోలు మండల కేంద్రంలోని స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా మనుబోలు మండల కేంద్రమైన బిట్టు వన్ బిట్ టు మాజీ మంత్రి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షుడు కాకాని గోవర్ధన్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగినది ఈ ఎన్నికల ప్రచారంలో భాగంగా యువ నాయకుడు బొమ్మిరెడ్డి పార్థీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో యువకుడు ఉత్సాహవంతుడు బోరెడ్డి శ్రీనివాసులు రెడ్డి వై ఎస్ ఆర్ సి పి పార్టీలో చేరడం జరిగినది ఆయనకు మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి కండువావేసి పార్టీలోకి ఆహ్వానించడం జరిగినది ఈ కార్యక్రమంలో మండల నాయకులు పాల్గొనడం జరిగినది

వైసీపీ ఎంపీటీసీ అభ్యర్థి తమ్మిశెట్టి జనార్దన్ ను గెలిపించాలి

వైసీపీ దివ్యాంగుల విభాగం ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు కొణతం చంద్రశేఖర్



ఐరాల, స్వర్ణ సాగరం అక్టోబర్ 29:

గుండ్లపల్లి ఎస్సీ కాలనీ లో వైఎస్సార్సీపీ ప్రచారం జోరు,గుండ్లపల్లి ఎంపీటీసీ అభ్యర్థి తమ్మిశెట్టి జనార్దన్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని వైసీపీ దివ్యాంగుల విభాగం ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు కొణతం చంద్రశేఖర్ కోరారు.గురువారం ఆయన మండలంలోని గుండ్లపల్లి పరిధిలోని ఎస్సీ కాలనీలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఇంటింటికి తిరిగి ఓటర్లను కలిసి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. జగన్ ప్రభుత్వ హయాంలో మహిళలకు జరిగిన మేలును వివరించారు.ఈ సందర్భంగా కొణతం చంద్రశేఖర్ మాట్లాడుతూ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మహిళలకు పెద్దపీట వేశారని తెలిపారు.అమ్మఒడి,ఆసరా, చేయూత,విద్యాదీవెన,వసతి దీవెన,ఇళ్ల పట్టాలు పేరుతో మహిళల పేరు మీద ఇళ్లు ఇచ్చి మహిళా సాధికారతకు కృషి చేశారని అన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా పేదల ప్రాణాలు కాపాడారని తెలియజేశారు.ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అందడం లేదని అన్నారు. గుండ్లపల్లి ఎంపీటీసీ సెగ్మెంట్ అభివృద్ధి చెందాలంటే సమర్థుడైన తమ్మిశెట్టి జనార్దన్ ను ఎంపీటీసీగా గెలిపించాలని కోరారు. ఆయన గెలిస్తే వార్డులోని రోడ్లు,డ్రైనేజీ, తాగునీరు,పారిశుధ్య సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు.ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఆయన్ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. గుండ్లపల్లి ఎంపీటీసీ అభ్యర్థి జనార్దన్ మాట్లాడుతూ వార్డు ప్రజలందరికీ అందుబాటులో ఉండి, గుండ్లపల్లి సెగ్మెంట్ ను ఆదర్శ పంచాయతీ గా తీర్చిదిద్దుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరేష్, వెంకటస్వామి, భూపతి, జయక్రిష్ణ, పార్థసారథి, భూపతి, హనుమంతు, దామోదరం,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి చిత్తూరు జిల్లా గోర్రెల పెంపకం దారుల సహకార సంఘం యూనియన్ ఎన్నికలలో జిల్లా డైరెక్టర్ గా దాసరి జనార్ధన్ ఎన్నిక.

స్వర్ణ సాగరం కె వి బి పురం:

28వ తేదీన ఉమ్మడి జిల్లా కేంద్రమైన చిత్తూరులో గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం జిల్లా యూనియన్ ఎన్నికలలో డైరెక్టర్లుగా 12 మందికి ఎన్నికలు జరిగాయి ఇందులో ఆంధ్రప్రదేశ్ గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం యూనియన్ నుంచి పోటీ చేసిన దాసరి జనార్ధన్ డైరెక్టర్గా ఎన్నికయ్యారు.జనార్ధన్ తో పాటు జిల్లా డైరెక్టర్ గా వెంకటరామిరెడ్డి, తిరుపాల్ యాదవ్, ఎన్నికలలో గెలిచారు. ఎస్సీ ఎస్టీ రిజర్వుడుకోటాలో ఆశీబాకం చిన్ని రాజ్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆంధ్రప్రదేశ్ గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దాసరి జనార్ధన్ ఒక



ప్రకటనలో తెలిపారు.ఐదేళ్ల కు ఒకసారి జరిగే గొర్రెల పెంపకం దారుల సహకార సంఘాల ఎన్నికలలో ఉమ్మడి చిత్తూరు జిల్లా వ్యాప్తంగా 28వ తేదీన జిల్లా సహకార సంఘం కార్యాలయంలో జిల్లా ఆడిట్ అధికారి నారాయణమ్మ ఎన్నికల అధికారిగా వ్యవహరించి నిర్వహించారని జనార్ధన్ తెలిపారు .ఈ ఎన్నికలలో తూర్పు మండలాలు సత్యవేడు నియోజకవర్గం నుంచి నాలుగు డైరెక్టర్లను ఆంధ్రప్రదేశ్ గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం నాయకులు ఎన్నికైనట్లు జనార్ధన్ తెలిపారు మిగిలిన స్థానాలను అన్నమయ్య జిల్లా చిత్తూరు జిల్లా నుండి ఎన్నికైనట్లు తెలిపారు. ఎన్నికలలో సంఘం బలపరిచిన అభ్యర్థులను గెలిపించిన గొర్రెల పెంపకం దారులకు అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ రాబోయే రోజుల్లో గొర్రెలు మేకలు పెంపకం దారుల సమస్యలపై సభలో మాట్లాడుతూ అర్హులైన పెంపకం దారులకు సబ్సిడీ రుణాలు మంజూరు చేసే విధంగా ఆందోళన కార్యక్రమాలు ,పోరాటాలు చేస్తామని తెలిపారు

అర్హులైన పేదల సొంతింటి కలకు ఇందిరమ్మ భరోసా!

డోర్నకల్‌లో రెండో విడత లబ్ధిదారుల ఎంపిక సర్వే ప్రారంభం..

9వ వార్డులో క్షేత్రస్థాయి పరిశీలన

స్వర్ణసాగరం డోర్నకల్ అక్టోబర్ 29

పేదల సొంతింటి కలను సాకారం చేసే దిశగా ఇందిరమ్మ ఇళ్ల పథకం మరో అడుగు ముందుకేసింది. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ సహకారంతో డోర్నకల్ మున్సిపల్ కేంద్రంలో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక సర్వే ప్రారంభమైంది. ఇందులో భాగంగా గురువారం మున్సిపల్ చైర్‌పర్సన్ కొండేటి రాజకుమారి హరినాథ్, వైస్ చైర్‌పర్సన్ మాదా లావణ్య శ్రీనివాస్, సర్వే ప్రత్యేక అధికారి డాక్టర్ నాగేశ్వరరావు 9వ వార్డులో క్షేత్రస్థాయిలో పర్యటించి సర్వే నిర్వహించారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందించడమే లక్ష్యంగా సర్వే ప్రక్రియను చేపడుతున్నట్లు వారు తెలిపారు. అర్హులను పారదర్శకంగా గుర్తించి, లబ్ధిదారులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఎంపికైన లబ్ధిదారులకు త్వరలో మంజూరు పత్రాలు అందజేయనున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద కుటుంబాలకు సొంతింటి కల సాకారమవుతుందని, అర్హులైన వారందరికీ పథకం ప్రయోజనాలు



అందేలా చర్యలు తీసుకుంటామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వీరన్న, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఏపూరి రమణయ్య, ఎస్ వెంకటేశ్వర్లు, నాగరాజు, వార్డ్ అధికారి లక్ష్మణ్,గోపి, యాకయ్య తదితరులు పాల్గొన్నారు

వైసీపీకి గట్టి షాక్.. టీడీపీలోకి జడ్పీటీసీ అభ్యర్థి!

నామినేషన్ ఆమోదం.. ఫ్యాన్ గుర్తు కేటాయింపు తర్వాత గాయత్రిరెడ్డి పార్టీ మార్పు

సూళ్లూరుపేటలో టీడీపీ నేతల సమక్షంలో పసుపు కండువా కప్పుకున్న గాయత్రిరెడ్డి.. వైసీపీ సీనియర్ నేతలు సైతం టీడీపీలో చేరిక

దొరవారి సత్రం,స్వర్ణసాగరం, అక్టోబర్ 29:

ఉమ్మడి నెల్లూరు జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గ పరిధిలోని దొరవారిసత్రం మండల రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. జడ్పీటీసీ అభ్యర్థిగా వైసీపీ తరపున నామినేషన్ దాఖలు చేసి, నామినేషన్ ఆమోదం పొందడంతో పాటు ఫ్యాన్ గుర్తు కేటాయింపు జరిగిన అనంతరం కామిరెడ్డి గాయత్రిరెడ్డి తెలుగుదేశం పార్టీలో చేరినట్లు సమాచారం. ఎన్నికల వేళ చోటుచేసుకున్న ఈ పరిణామం స్థానిక రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

టీడీపీ నేతల సమక్షంలో చేరిక .... సూళ్లూరుపేటలోని కొండేపాటి గంగాప్రసాద్ నివాసంలో జరిగిన కార్యక్రమంలో



గాయత్రిరెడ్డి పసుపు కండువా కప్పుకొని టీడీపీలో చేరినట్లు అందిన వివరాలు వెల్లడిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, మాజీ ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి, కొండేపాటి గంగాప్రసాద్ తదితర నాయకులు పాల్గొన్నట్లు సమాచారం.

వైసీపీ సీనియర్ నేతలు సైతం టీడీపీ వైపు!... గాయత్రి రెడ్డితో పాటు వైసీపీకి చెందిన సీనియర్ నాయకులు మునస్వామి నాయుడు, గోపిరెడ్డి సైతం టీడీపీలో చేరినట్లు సమాచారం. ఒకే సమయంలో పలువురు నాయకులు పార్టీ మారడం దొరవారిసత్రం మండల రాజకీయాల్లో ప్రాధాన్యత సంతరించుకుంది.

నామినేషన్ల గడువు ముగియడంతో వైసీపీకి సవాల్?

నామినేషన్ల ప్రక్రియ పూర్తయి, గడువు ముగిసిన అనంతరం అభ్యర్థి పార్టీ మారినట్లు వస్తున్న వార్తలు వైసీపీ శ్రేణుల్లో చర్చకు దారితీస్తున్నాయి. కొత్త అభ్యర్థిని బరిలో నిలిపే అవకాశం లేకపోవచ్చన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అయితే, ఈ విషయంలో ఎన్నికల నిబంధనలు, అధికారిక రికార్డుల ఆధారంగా స్పష్టత రావాల్సి ఉంది.

మండల రాజకీయాలపై ప్రభావం ఎంత?

ఎన్నికల సమయంలో చోటుచేసుకున్న ఈ పరిణామం దొరవారిసత్రం మండలంలో రాజకీయ సమీకరణాలను ఏ మేరకు ప్రభావితం చేస్తుందన్నది ఆసక్తికరంగా మారింది. గాయత్రిరెడ్డి పార్టీ మార్పు, ఇతర నాయకుల చేరికతో ఆయా పార్టీల బలాబలాలపై చర్చ మొదలైంది. రానున్న రోజుల్లో ఈ పరిణామాలు ఎన్నికలపై ఎలాంటి ప్రభావం చూపుతాయో వేచి చూడాలి.

గూడూరు టీడీపీ అభ్యర్థుల విజయంపై సమీక్షా సమావేశం



గూడూరు, అక్టోబర్ 29 (స్వర్ణ సాగరం)

గూడూరు మండల పరిధిలోని అన్ని సెగ్మెంట్లలో పోటీ చేస్తున్న తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల విజయానికి అనుసరించాల్సిన కార్యాచరణపై సమీక్షా సమావేశం నిర్వహించారు.గూడూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఈ సమావేశానికి నెల్లూరు జిల్లా టీడీపీ అధ్యక్షుడు బీద రవిచంద్ర, జిల్లా ఎన్నికల పరిశీలకుడు, రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దుండి రాకేష్ అధ్యక్షత వహించారు. గూడూరు ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ పాశం సునీల్ కుమార్ అభ్యర్థులు, పార్టీ నాయకులతో సమావేశమై ఎన్నికల ప్రచారం, స్థానిక పరిస్థితులు, అనుసరించాల్సిన వ్యూహాలపై



చర్చించారు.మండల పరిధిలోని అన్ని సెగ్మెంట్లలో పార్టీ అభ్యర్థులకు మద్దతుగా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో దిశానిర్దేశం చేసినట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమవుతూ ప్రచారాన్ని కొనసాగించాలని, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.ఈ సమావేశంలో ఆయా సెగ్మెంట్ల అభ్యర్థులు, స్థానిక టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ రక్తదాన శిబిరం





గూడూరు (స్వర్ణ సాగరం) అక్టోబర్29

శాంతిభద్రతల పరిరక్షణ కోసం విధులు నిర్వహిస్తూ ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల సేవలను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని గూడూరు డీఎస్పీ నరసింహమూర్తి తెలిపారు.పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా గురువారం గూడూరు పట్టణంలోని సాయిటీ ప్రాంతంలో ఉన్న అల్లూరు ఆదిశేషరెడ్డి రోటరీ భవన్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో విద్యార్థులు, పలువురు ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారికి డీఎస్పీ నరసింహమూర్తి ధ్రువపత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. విధి నిర్వహణలో దేశం కోసం, ప్రజల భద్రత కోసం ప్రాణత్యాగం చేసిన పోలీసుల సేవలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని అన్నారు. ప్రతి సంవత్సరం అక్టోబర్ 21 నుంచి పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా వివిధ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని, రక్తదానం ద్వారా ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడేందుకు అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీఐలు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

swarna sagaram_Swarna sagaram.qxd 10/29/2026 10:33 PM Page 3

"ఐదేళ్ల" అభివృద్ధిని చూడండి వైయస్సార్సీపి అభ్యర్థులను గెలిపించండి







కోడూరు పంచాయతీలో మాజీ మంత్రి కాకాణిప్రచారం

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం అక్టోబర్ 2

మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఐదు సంవత్సరాల పాలనలో సర్వేపల్లి నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి ని చూచి స్థానిక సంస్థల ఎన్నికలలో5 మండలాలలో జడ్పీటీసీలు ఎంపీటీసీల అభ్యర్థులను గెలిపించాలని మాజీ మంత్రి వైఎస్ఆర్సిపి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కాకాణిగోవర్ధన రెడ్డి విజ్ఞప్తి చేశారు.మండలంలోని కోడూరు ముత్యాలతోపు మత్స్యకార పాలెంలోస్థానిక నేతలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు పంచాయతీలోని వైసిపి నేతలు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని మాజీ మంత్రికి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల వైసిపి పాలనలో జరిగిన సంక్షేమం అభివృద్ధి వివరించారు.కూటమి ప్రభుత్వం రెండున్నర సంవత్సరం పాలనలోసూపర్ సిక్స్ పథకాలతో మోసపోయారని ప్రజలు గ్రహించారని తెలిపారు.కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో గెలిచేందుకుదుష్టపన్నగాలుచేస్తున్నారన్నారుజడ్పిటిసిమన్నెంశివ కుసుమాంబ ఎంపీటీసీలుదువ్వూరు సుధీర్ రెడ్డి ఊటుకూరు ధర్మదేవ్‌లను గెలిపించాలని కోరారు.పనిలో పనిగాసర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పై విమర్శలు చేశారుఈ కార్యక్రమంలో వైసీపీ నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థులు కావల్ రెడ్డి సోదరులు పాల్గొన్నారు

కూటమి రౌడీయిజాన్ని తరిమేద్దాం జైల్లో ఉన్న కామిరెడ్డిని గెలిపించుకుందాం







శ్రీమతి కామిరెడ్డి ప్రభావతమ్మ విజ్ఞప్తి...

పెళ్లకూరు స్వర్ణసాగరం అక్టోబర్ 29

ప్రజాస్వామ్యంలో రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్న కూటమి రౌడీయిజాన్ని తరిమేసి అన్యాయంగా జైలులో ఉన్న సత్యనారాయణరెడ్డిని పెళ్లకూరు జెడ్పిటిసిగా గెలిపించుకుందామని ఆయన సతీమణి కామిరెడ్డి ప్రభావతమ్మ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. గురువారం పెళ్లకూరు, కొత్తూరు, చావలి, చెంబడిపాలెం, గుర్రప్పతోట, దొడ్లవారిమిట్ట గ్రామాల్లో ఆమె ఎన్నికల ప్రచారం చేపట్టారు. రెండేళ్ల కూటమిపాలనలో అభివృద్ధిని విస్మరించి చంద్రబాబు కుమారుడు లోకేష్ రెడ్ బుక్కు రాజ్యాంగాన్ని అమలు చేస్తూ వైఎస్సార్సీపీ శ్రేణులను అనేక కష్టాలకు గురి చేస్తున్నట్లు తీవ్రంగా ఆరోపించారు. ఈ క్రమంలోనే సత్యనారాయణ రెడ్డి పై అనేక అక్రమ కేసులు పెట్టి జైలులో నిర్బంధించారన్నారు. అయితే మండల ప్రజల కోసం జైలులో నుండే నామినేషన్ దాఖలు చేసి కూటమి దుర్మార్గులతో జడ్పిటిసి పోరులో నిలిచారన్నారు. మండలంలోని ఓటర్లందరూ నాలుగు రోజుల కిందట జరిగిన ఎంపీటీసీ నామినేషన్ల సందర్భంగా కూటమి రౌడీ మూకలు చేసిన దౌర్జన్యాలు అందరూ గ్రహించారని, అలాంటి రౌడీలకు అవకాశం ఇస్తే మండలం ఎడారిలా మారుతుందని విమర్శించారు. ఎన్నడూ లేని విధంగా కిలో బియ్యం ధర 100 రూపాయలకు చేరిందని, నిత్య అవసర ధరలు ఆకాశానికి చేరుకున్నాయని సామాన్య జనం బ్రతికేందుకు అనేక కష్టాలు ఎదుర్కొంటున్నట్లు ఆమె వెల్లడించారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికల నిబంధనల ప్రకారం నామినేషన్లు కూడా వేయనివ్వకుండా కూటమి రౌడీ దర్బార్ ప్రదర్శించడం వల్ల మండలంలో 8 ఎంపీటీసీ స్థానాలు అధికార పార్టీ ఏకగ్రీవం చేసుకున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల కోసం మండల అభివృద్ధి కోసం నిత్యం శ్రమించే తన భర్త సత్యనారాయణ రెడ్డిని అన్యాయంగా జైల్లో ఉంచి రౌడీయిజంతో కూటమి నాయకులు ఎన్నికలు చేసుకోవడం సిగ్గుచేటు అన్నారు. ప్రజలకు మంచి చేశాము అనే నమ్మకం, ఎన్నికల్లో గెలుస్తాము అనే ధైర్యం ఉంటే రౌడీయిజం చేయాల్సిన అవసరం లేదన్నారు. ఎన్నికల నిబంధనల మేరకు ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహించుకుని సత్తా చాటాలని కూటమి నాయకులకు సవాల్ విసిరారు. అయితే కూటమి నేతల దుర్మార్గం దేవుడు చూస్తున్నాడని ప్రజలందరూ గమనిస్తున్నారని ఉందని అందువల్ల ప్రజలం

వైసీపీ ఎంపీటీసీ అభ్యర్థి తమ్మిశెట్టి జనార్దన్ ను గెలిపించాలి

వైసీపీ దివ్యాంగుల విభాగం ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు కొణతం చంద్రశేఖర్



ఐరాల, స్వర్ణ సాగరం అక్టోబర్ 29:

గుండ్లపల్లి ఎస్సీ కాలనీ లో వైఎస్సార్సీపీ ప్రచారం జోరు,గుండ్లపల్లి ఎంపీటీసీ అభ్యర్థి తమ్మిశెట్టి జనార్దన్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని వైసీపీ దివ్యాంగుల విభాగం ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు కొణతం చంద్రశేఖర్ కోరారు.గురువారం ఆయన మండలంలోని గుండ్లపల్లి పరిధిలోని ఎస్సీ కాలనీలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఇంటింటికి తిరిగి ఓటర్లను కలిసి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. జగన్ ప్రభుత్వ హయాంలో మహిళలకు జరిగిన మేలును వివరించారు.ఈ సందర్భంగా కొణతం చంద్రశేఖర్ మాట్లాడుతూ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మహిళలకు పెద్దపీట వేశారని తెలిపారు.అమ్మఒడి,ఆసరా, చేయూత,విద్యాదీవెన,వసతి దీవెన,ఇళ్ల పట్టాలు పేరుతో మహిళల పేరు మీద ఇళ్లు ఇచ్చి మహిళా సాధికారతకు కృషి చేశారని అన్నారు.ఆరోగ్యశ్రీ ద్వారా పేదల ప్రాణాలు కాపాడారని తెలియజేశారు.ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అందడం లేదని అన్నారు. గుండ్లపల్లి ఎంపీటీసీ సెగ్మెంట్ అభివృద్ధి చెందాలంటే సమర్థుడైన తమ్మిశెట్టి జనార్దన్ ను ఎంపీటీసీగా గెలిపించాలని కోరారు. ఆయన గెలిస్తే వార్డులోని రోడ్లు,డ్రైనేజీ, తాగునీరు,పారిశుధ్య సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు.ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఆయన్ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. గుండ్లపల్లి ఎంపీటీసీ అభ్యర్థి జనార్దన్ మాట్లాడుతూ వార్డు ప్రజలందరికీ అందుబాటులో ఉండి, గుండ్లపల్లి సెగ్మెంట్ ను ఆదర్శ పంచాయతీ గా తీర్చిదిద్దుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరేష్, వెంకటస్వామి, భూపతి, జయక్రిష్ణ, పార్థసారథి, భూపతి, హనుమంతు, దామోదరం,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పెద్ద సింగమలలో వైసీపీ అభ్యర్థుల ప్రచారం,

ఎంపీటీసీ, జడ్పీటీసీ అభ్యర్థులకు మద్దతుగా ఇంటింటి ప్రచారం,



స్వర్ణసాగరం -తొట్టంబేడు,

వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దిశానిర్దేశం, శ్రీకాళహస్తి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి ఆశీస్సులతో తొట్టంబేడు మండలంలోని పెద్ద సింగమల పంచాయతీలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.తొట్టంబేడు మండల జడ్పీటీసీ అభ్యర్థి ఉన్నం వాసుదేవ నాయుడు, తాటిపర్తి ఎంపీటీసీ అభ్యర్థి డాక్టర్ కోగిల సుబ్రహ్మణ్యంలకు మద్దతుగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. ఇద్దరు అభ్యర్థులకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి మద్దతు తెలపాలని ఓటర్లను కోరారు.ఈ ప్రచార కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థులను గెలిపించండి - ఎమ్మెల్యే బొజ్జల పిలుపు



రేణిగుంట స్వర్ణ సాగరం అక్టోబర్ 29

తిరుపతి జిల్లా రేణిగుంట మండలం గుత్తివారిపల్లెలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి కూటమి జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థుల తరపున ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండలంలోని గుత్తివారిపల్లె గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం కొనసాగింది. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి కూటమి అభ్యర్థుల తరపున ప్రచారంలో పాల్గొన్నారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుంటూ కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి జెడ్పీటీసీ, ఎంపీటీసీ కూటమి అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించి గెలిపించండి

-- డీసీసీ అధ్యక్షులు బాలగురవం బాబు



స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్

తిరుపతి జిల్లా డీసీసీ అధ్యక్షులు బాలగురవం బాబు ఆధ్వర్యంలో నాగలాపురం పట్టణంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం నిర్వహించారు. నాగలాపురం మండలం జెడ్పీటీసీ అభ్యర్థి ఇళయరాజా, నాగలాపురం సెగ్మెంట్--2 ఎంపీటీసీ అభ్యర్థి షణ్ముగం గెలుపు కోసం పార్టీ నాయకులు ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు బాలగురవం బాబు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ప్రజలు ఆశీర్వదించి, అత్యధిక ఓట్లతో భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి, సూళ్లూరుపేట నియోజకవర్గ సమన్వయకర్త కిరణ్, జిల్లా ఉపాధ్యక్షులు కరీముల్లా, జిల్లా కార్యదర్శి మణి దేవదానం, జిల్లా ఎస్టీ సెల్ చైర్మన్ జ్యోతేశ్వర్ నాయక్, జిల్లా కలెక్టరేట్ రిప్రజెంటేటివ్ చైర్మన్ చిరంజీవి, జిల్లా మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి ప్రేమసుందరం, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, నాగలాపురం మండల అధ్యక్షులు తిరుమలై, సూళ్లూరుపేట పట్టణ అధ్యక్షులు సునీల్ రెడ్డి, జిల్లా, నియోజకవర్గ నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మరిపెడలో భారీగా నల్లబెల్లం పట్టివేత.

బొలెరో వాహనంలో 30 బస్తాల నల్లబెల్లం, 2 బస్తాల పట్టిక స్వాధీనం



స్వర్ణ సాగరం మరిపెడ అక్టోబర్ 29

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం గిరిపురం ఎక్స్‌రోడ్ వద్ద పోలీసులు నిర్వహించిన వాహన తనిఖీల్లో భారీగా నల్లబెల్లం పట్టుబడింది. అక్టోబర్ 28వ తేదీ సాయంత్రం అనుమానాస్పదంగా కనిపించిన బొలెరో వాహనాన్ని పోలీసులు ఆపేందుకు ప్రయత్నించగా, వాహనదారులు ఆగకుండా తప్పించుకునేందుకు యత్నించారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు వాహనాన్ని వెంబడించి అడ్డుకుని తనిఖీ చేశారు.వాహనంలో 30 బస్తాల నల్లబెల్లం, 2 బస్తాల పట్టికను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. వాహనంలో ఉన్న ఇద్దరిని విచారించగా, వారు చౌక్ల తండాకు చెందిన కిషన్, నవీన్‌గా గుర్తించారు. కర్ణాటక రాష్ట్రంలోని బీదర్ నుంచి తక్కువ ధరకు నల్లబెల్లం, పట్టిక కొనుగోలు చేసి చుట్టుపక్కల తండాల్లో విక్రయిస్తున్నట్లు వారు తెలిపారని పోలీసులు వెల్లడించారు. పట్టుబడిన సరుకు విలువ సుమారు రూ.1.50 లక్షలు ఉంటుందని అంచనా వేశారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మరిపెడ ఎస్సై గంద్రాతి సతీష్ తెలిపారు.

మున్సిపల్ భూమి గోల్‌మాల్ .... అధికారులపై కలెక్టర్ కొరడా



స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా అక్టోబర్ 29

హుజూర్‌నగర్ మున్సిపాలిటీకి చెందిన 192 చదరపు గజాల స్థలాన్ని అక్రమంగా ప్రైవేట్ వ్యక్తుల పేరిట రిజిస్ట్రేషన్ చేసిన వ్యవహారంపై జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ చర్యలకు ఆదేశించారు. ఈ అక్రమాల్లో ప్రమేయం ఉన్న ముగ్గురు అధికారులపై క్రమశిక్షణా చర్యలు చేపట్టడంతో పాటు, అవుట్‌సోర్సింగ్ డేటా ఎంట్రీ ఆపరేటర్‌ను విధుల్లోంచి తొలగించారు.బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని,మున్సిపల్ ఆస్తుల రికార్డులను సమగ్రంగా పరిశీలించాలని సూచించారు.జిల్లావ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, మున్సిపల్ స్థలాలపై విచారణ జరిపి 15 రోజుల్లో నివేదిక సమర్పించాలని అదనపు కలెక్టర్‌ను ఆదేశించారు. అక్రమాలకు పాల్పడితే ఎంతటివారైనా కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

యువతకు ఒక్క అవకాశం ఇవ్వండి.. వేలవేడును గ్రీన్ విలేజ్‌గా తీర్చిదిద్దుతా

-- సర్పంచ్ అభ్యర్థి చెరువు లక్ష్మణ్ యాదవ్



స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్

వేలవేడు: గ్రామాభివృద్ధిలో యువతకు అవకాశం కల్పించాలని, యువ నాయకత్వాన్ని ప్రోత్సహించాలని వేలవేడు సర్పంచ్ అభ్యర్థి చెరువు లక్ష్మణ్ యాదవ్ కోరారు. గ్రామ ప్రజలు ఒక్క అవకాశం ఇస్తే వేలవేడును అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, పచ్చదనంతో నిండిన ఆదర్శ గ్రామంగా, గ్రీన్ విలేజ్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని తెలిపారు.గ్రామంలో మౌలిక సదుపాయాల మెరుగుదల, పారిశుద్ధ్య నిర్వహణ, స్వచ్ఛమైన తాగునీటి సరఫరా, పచ్చదనం పెంపు వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తానని పేర్కొన్నారు. యువతకు తగిన అవకాశాలు కల్పిస్తూ, గ్రామ ప్రజల అవసరాలు, ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి ప్రణాళికలు రూపొందిస్తానని తెలిపారు.ప్రజల సహకారంతో వేలవేడును పరిశుభ్రంగా, పచ్చదనంతో కళకళలాడే గ్రామంగా తీర్చిదిద్ది, అభివృద్ధిలో ఆదర్శంగా నిలిపేందుకు తన వంతు కృషి చేస్తానని చెరువు లక్ష్మణ్ యాదవ్ స్పష్టం చేశారు.

వడ్లపూడిలో జోరుగా కాంగ్రెస్ ప్రచారం

నారపరెడ్డికి బ్రహ్మరథం పట్టిన గ్రామస్తులు



మనుబోలు స్వర్ణ సాగరం

మనుబోలు మండల పరిధిలోని వడ్లపూడి ఎంపీటీసీ స్థానానికి పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి తమ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్థులతో విస్తృతంగా జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో ఇంటింటికి వెళ్లిన నాయకులకు ఓటర్లు బ్రహ్మరథం పడుతూ కిరణ్ రెడ్డికి తప్పనిసరిగా హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తామంటూ హామీ ఇచ్చారు.

ఇంటింటా ప్రచారంలో తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ అభ్యర్థి వి సఖిలా గజేంద్ర



బంగారుపాళ్యం,స్వర్ణసాగరం,అక్టోబర్ 29

బంగారుపాలెం మండల పరిధిలోని రాగిమానుపెంట ఎంపిటిసి సెగ్మెంట్ లో గురువారం ఎంపీటీసీ అభ్యర్థి ని సఖిలా గజేంద్ర లు ఇంటింటా ప్రచారం ప్రారంభించారు ముందుగా రాగిమానుపెంట శ్రీరాముని ఆలయంలో అభిషేకం నిర్వహించి ఇంటింటా ప్రచారం ప్రారంభించారు ఈ సందర్భంగా షకీలా గజేంద్ర లు మాట్లాడుతూ 5 -11- 26 వ తేదీన జరగనున్న ఎన్నికలలో సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనను అఖండ విజయంతో గెలిపించాలని ఇంటింటా కరపత్రాలు పంచుతూ కూటమి ప్రభుత్వం అధికారంలో రాగిమానుపెంట గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని రాగిమానుపెంట ఎంపిటిసి సెగ్మెంట్లో ప్రజలకు ఏ సమస్య లేకుండా ఉండాలంటే తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ ప్రచార కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి బాలకృష్ణ నాయుడు,నాగరాజు నాయుడు కేఎం ఖండిగ, లక్ష్మీపురం,రాగిమానుపెంట ,మొగిలీశ్వరపాళ్యం,బి ఎల్ కండిగ గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఇంటింటా ప్రచారం నిర్వహించారు

swarna sagaram_Swarna sagaram.qxd 10/29/2026 10:33 PM Page 4

ప్రజల పట్ల స్నేహపూర్వకంగా మేలగాలి



డీఎస్పీ రవి

నిడమనూరు.స్వర్ణసాగరం అక్టోబర్29:

నిడమనూరు పోలీస్ స్టేషన్ లోవార్షిక తనిఖీల్లో భాగంగా గురువారం మిర్యాలగూడ డిఎస్పి జీ.రవి తనిఖీ,చేశారు తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ రికార్డ్ మరియు క్రైమ్ ఫైల్స్ 2024, 2025, 2026.మూడు సం.రాల క్రైమ్ ఫైల్స్ పరిశీలించారు. పెండింగ్ కేసులను త్వరగా పూర్తిచేయాలని ప్రజలపట్ల స్నేహపూర్వంగా మెలగాలన్నారు.సిబ్బంది కిట్ లను పరిశీరించారు. మహిళల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలోహలియా సర్కిల్ ఇన్స్పెక్టర్ కా. రాఘవరావు,ఎస్సై విజయ్ కుమార్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

రాయల్ పబ్లిక్ స్కూల్ యజమాని జనార్దన్ రెడ్డి తల్లి కమలమ్మ మృతి



బంగారుపాళ్యం,స్వర్ణసాగరం అక్టోబర్ 29

బంగారుపాలెం మండల కేంద్రంలోని రాయల్ పబ్లిక్ స్కూల్ యజమాని జనార్దన్ రెడ్డి తల్లి కమలమ్మ గురువారం మరణించినారు ఈమె దహన క్రియలు శుక్రవారం మూడు గంటలకు స్వగ్రామం కరిడివారిపల్లె గ్రామము నందు నిర్వహించ బడునని రాయల్ పబ్లిక్ స్కూల్ యజమాని జనార్దన్ రెడ్డి కుటుంబ సభ్యులు తెలిపారు

చీరాలలో కూటమి ఎన్నికల ప్రచార జోరు

మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే ఎం.ఎం. కొండయ్య పిలుపు



చీరాల స్వర్ణసాగరం న్యూస్

చీరాల పట్టణ అభివృద్ధి, సంక్షేమ పథకాల కొనసాగింపు కోసం రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య (ఎం.ఎం. కొండయ్య) ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కూటమి మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థి శ్రీమతి హానీ స్పందన విజయమే లక్ష్యంగా నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొని ఓటర్లను అభ్యర్థించారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ముందుకు సాగుతున్నాయని పేర్కొన్న ఎమ్మెల్యే, ఇదే అభివృద్ధి ప్రతి వార్డుకు చేరాలంటే స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు. “చెప్పాం... చేస్తున్నాం” అనే నినాదంతో ప్రజల ముందుకు వచ్చామని, ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కొనసాగించేందుకు కూటమి అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ ప్రచారంలో 12వ వార్డు అభ్యర్థి గోలి స్వాతి, 23వ వార్డు అభ్యర్థి డోగుపర్తి ఉమామహేశ్వరరావు, 31వ వార్డు అభ్యర్థి మల్లేశ్వరి, 34వ వార్డు అభ్యర్థి డొక్కా అనిత కుమారి, 35వ వార్డు అభ్యర్థి మూలే ఉమాదేవి గెలుపు కోసం నాయకులు ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక నాయకులు మాట్లాడుతూ, చీరాల పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడంతో పాటు ప్రశాంతమైన, సుందరమైన పట్టణంగా రూపుదిద్దుకోవాలంటే కూటమి అభ్యర్థుల గెలుపు కీలకమని పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఎం.ఎం. కొండయ్య నాయకత్వంలో చీరాల మున్సిపాలిటీలో చైర్‌పర్సన్ పదవితో పాటు మెజారిటీ కౌన్సిలర్ స్థానాలను కూటమి కైవసం చేసుకుంటుందనే ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, మిత్రపక్షాల నేతలు, స్థానిక ప్రముఖులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నినాదాలతో ప్రచార ప్రాంతం సందడిగా మారింది.

వరి పొలాల్లో పర్యటించిన జిల్లా కలెక్టర్

తెనాలి స్వర్ణసాగరం న్యూస్

తుపాను ప్రభావంతో నేలవాలిన వరి పంటలను గుంటూరు జిల్లా కలెక్టర్ సాయికాంత్ వర్మ పరిశీలించారు. తెనాలి మండలంలోని సోమసుందరపాలెం, కంచర్లపాలెం గ్రామాల్లో పర్యటించి రైతులతో మాట్లాడి పంట నష్టాన్ని తెలుసుకున్నారు.పొలాల్లో నిలిచిన నీటిని తొలగించి, పంటలను కాపాడేందుకు అవసరమైన సూచనలు రైతులకు అందించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. జిల్లావ్యాప్తంగా పంట నష్టాన్ని క్షేత్రస్థాయిలో అంచనా వేసి నివేదికలు సమర్పించాలని సూచించారు. రైతులకు అవసరమైన సహాయం అందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు.ఈ పర్యటనలో జాయింట్ కలెక్టర్ ఆశుతోష్ శ్రీవాస్తవ, వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవేత్తలు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

కల్లూరు సెగ్మెంట్లో తెలుగుదేశం పార్టీ నాయకులు దువ్వూరు జనార్దన్ రెడ్డి ప్రచార పర్యటన





రాయపు నరసింహులు ని ఎంపిటిసిగా సన్నారెడ్డి అనిత ని జడ్పీటీసీ గా గెలిపించాలంటూ పిలుపు

తన అనుచర వర్గంతో కల్లూరు సెగ్మెంట్లో ముఖ్య నేతలతో సమావేశం

స్వర్ణసాగరం వాకాడు



తిరుపతి జిల్లా వాకాడు మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారాలు ఊపందుకున్నాయి ఇందులో భాగంగా కల్లూరు సెగ్మెంట్ లోని తెలుగుదేశం పార్టీ అభ్యర్థి రాయపు నరసింహులు, జడ్పీటీసీ అభ్యర్థి సన్నారెడ్డి అనిత గెలుపునకు ముఖ్య నేతలతో దువ్వూరు జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో తమకు ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలందరినీ సమన్వయపరిచి గెలుపు నా కృషి చేయాలని నాయకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోడివాక, కల్లూరు ,వడ్డెపాలెం నాయకులు పాల్గొన్నారు.

నాయి బ్రాహ్మణుల అభ్యున్నతికి కోట చంద్రశేఖర్ కృషి!

కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా విస్తృత ప్రచారం,

సంక్షేమ పథకాలపై అవగాహన.. బొజ్జల నాయకత్వానికి మద్దతు,

స్వర్ణసాగరం- శ్రీకాళహస్తి,

నాయి బ్రాహ్మణుల సామాజిక, ఆర్థిక, రాజకీయ అభ్యున్నతే లక్ష్యంగా నాయి బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంట్ సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్ కృషి చేస్తున్నారు. తిరుపతి పార్లమెంట్ పరిధిలోని నాయి బ్రాహ్మణులకు కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తూ విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. నాయి బ్రాహ్మణుల హక్కులు, అవకాశాలపై చైతన్యం తీసుకొస్తున్నారు.తొట్టంబేడులో కూటమి అభ్యర్థులకు మద్దతు,స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా తొట్టంబేడు మండలంలో కూటమి అభ్యర్థుల విజయానికి నాయి బ్రాహ్మణుల మద్దతు కూడగడుతున్నారు. జడ్పీటీసీ అభ్యర్థి



రావెళ్ల మునిరాజా నాయుడుతో పాటు ఎంపీటీసీ అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నారు. నాయి బ్రాహ్మణులు రాజకీయంగా బలోపేతం కావాలంటే కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని పిలుపునిస్తున్నారు.

బొజ్జల నాయకత్వంలో అభివృద్ధికి సహకారం

,శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి నాయకత్వంలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు నాయి బ్రాహ్మణులు మద్దతుగా నిలవాలని కోట చంద్రశేఖర్ కోరుతున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన ప్రతి కుటుంబానికి అందేలా కృషి చేస్తానని తెలిపారు.నాయి బ్రాహ్మణుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయడంతో పాటు, వారి ఐక్యత, అభ్యున్నతికి నిరంతరం పనిచేస్తానని కోట చంద్రశేఖర్ స్పష్టం చేశారు.

పోలీసుల మంటూ రూ 15 లక్షలు దోచేశారు..!



మంగళగిరి స్వర్ణసాగరం న్యూస్

ఎన్నికల కోడ్ తనిఖీల పేరుతో నకిలీ పోలీసుల అవతారమెత్తి, నగదు తీసుకెళ్తున్న వ్యక్తిని బెదిరించి రూ.15 లక్షలు దోచుకున్న ఘటన మంగళగిరి పరిసరాల్లో కలకలం రేపింది. ముందస్తు సమాచారంతో పక్కా ప్రణాళిక రూపొందించిన నిందితులు, బాధితుడిని వెంబడించి అడ్డగించి, చంపేస్తామంటూ బెదిరించి నగదుతో ఉడాయించారు. ఈ కేసులో ముగ్గురు నిందితులను మంగళగిరి రూరల్ పోలీసులు అరెస్టు చేసి, రూ.15 లక్షల నగదు, రెండు సెల్‌ఫోన్లు, నేరానికి ఉపయోగించిన ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు.నార్త్ సబ్ డివిజన్ డీఎస్పీ కె. వెంకటేశ్వర్లు గురువారం సాయంత్రం మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేసు వివరాలను వెల్లడించారు. గుంటూరు నగరంలోని ఆర్టీసీ కాలనీకి చెందిన షేక్ అన్వర్ ఆరెంజ్ స్టీల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థను నిర్వహిస్తున్నాడు. అదే సంస్థలో అకౌంటెంట్‌గా పనిచేస్తున్న రఫీ ఉల్లా, యజమాని సూచన మేరకు రూ.15 లక్షల నగదును నల్ల బ్యాగులో ఉంచి స్కూటీ డిక్కీలో పెట్టుకొని కాజా టోల్‌గేట్ వైపు బయలుదేరాడు. ఈ నగదు తరలింపు విషయాన్ని ముందుగానే తెలుసుకున్న అన్వర్ వాహన డ్రైవర్ షేక్ జానీ, తన స్నేహితులతో కలిసి దోపిడీకి పథకం రచించినట్లు పోలీసులు వెల్లడించారు.పథకంలో భాగంగా షేక్ సూరజ్, షేక్ నాగూర్ భాష మఫ్టీలో పోలీసులమని చెప్పుకుంటూ రఫీ ఉల్లాను అడ్డగించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉండగా భారీ మొత్తంలో నగదు ఎలా తరలిస్తావంటూ ప్రశ్నించి బెదిరింపులకు దిగారు. అతడితో ఘర్షణకు దిగి, చంపేస్తామంటూ భయపెట్టి సెల్‌ఫోన్లను లాక్కొని నగదును స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నించారు. అనంతరం నాగార్జున యూనివర్సిటీ సమీపంలో రఫీ ఉల్లా స్కూటీని అడ్డగించి మరోసారి బెదిరించారు. షేక్ జానీ సూచన మేరకు సూరజ్, నాగూర్ భాష అతడితో ఘర్షణకు దిగి చొక్కా చించి, ప్రాణాలు తీస్తామని హెచ్చరించారు. ఆపై స్కూటీ డిక్కీని బలవంతంగా పగలగొట్టి, అందులోని రూ.15 లక్షల నగదును నల్ల బ్యాగుతో సహా తీసుకొని విజయవాడ వైపు పరారయ్యారు.బాధితుడి ఫిర్యాదు మేరకు మంగళగిరి రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో గురువారం చినకాకాని రాజ్ కమల్ రోడ్డులోని మర్రిచెట్టు వద్ద షేక్ జానీ, షేక్ రియాజ్, షేక్ నాగూర్ భాషలను అరెస్టు చేసినట్లు డీఎస్పీ తెలిపారు. వారి వద్ద నుంచి రూ.15 లక్షల నగదు, రెండు సెల్‌ఫోన్లు, నేరానికి వినియోగించిన ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఎన్నికల కోడ్ తనిఖీల పేరుతో ప్రజలను భయపెట్టి దోపిడీకి పాల్పడిన ఘటనపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

ఇంటింటా ప్రచారంలో వైయస్సార్ పార్టీ ఎంపీటీసీ అభ్యర్థి కిరణ్ కుమార్



బంగారుపాళ్యం,స్వర్ణసాగరం,అక్టోబర్ 29

బంగారుపాలెం మండల పరిధిలోని తగ్గువారిపల్లి 2 ఎంపిటిసి కిరణ్ కుమార్ మండల కన్వీనర్ రామచంద్ర రెడ్డి,మాజీ మండల వైఎస్ఆర్ పార్టీ వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం ప్రారంభించారు ముందుగా మొగిలి వెంకటగిరి వినాయక స్వామి ఆలయంలో అభిషేకం నిర్వహించి పూజలు చేసి ఇంటింటా ప్రచారం ప్రారంభించారు ఈ సందర్భంగా మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి, లు మాట్లాడుతూ 5 -11- 26 వ తేదీన జరగనున్న ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి కిరణ్ కుమార్ ను అఖండ విజయంతో గెలిపించాలని ఇంటింటా కరపత్రాలు పంచుతూ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాల పేరుతో నిరుద్యోగ యువకులకు నిరుద్యోగ భృతి 3000 రూపాయలు ఇస్తామని మోసం చేసిందని, అలాగే బిసి కులస్తులకు 50 సంవత్సరాలకే పింఛన్లు ఇస్తామని,18 సంవత్సరాలు నిండిన మహిళలకు నెలకు 1500 రూపాయలు ఇస్తామని మోసం చేసిందని కనుక అనేక సంక్షేమ పథకాలు అందించిన వైఎస్ఆర్ పార్టీ మాజీ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి అఖండ విజయంతో గెలిపించాలని ఇంటింటా కరపత్రాలు పంచిపెట్టారు, ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ నాయకులు సురేంద్రబాబు,ఎస్ కే షాకీర్,కొత్తపల్లి మహేంద్ర,జోతిశ్వరి,మాజీ ఎంపిటిసి హేమచంద్ర,ముబారక్,జగదీష్,ఖాదర్ బాషా,బాబు,గిరి, వెంకటేష్,బాలాజీ,అండారెడ్డిపల్లి గ్రామస్తులు వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

‘కల్ట్’ రిలీజ్ ట్రైలర్..
రక్తపాతం, భయంకరమైన హత్యలతో విశ్వక్ సేన్ విశ్వరూపం!



జబర్దస్త్ । టాలీవుడ్ నటుడు విశ్వక్ సేన్ మరోసారి దర్శకుడిగా తన సత్తా చాటేందుకు సిద్ధమయ్యారు. ఆయన దర్శకత్వంలో తెరకెక్కిన తాజా చిత్రం ‘కల్ట్’ ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమైంది. భారతీయ సినిమాలో తొలి స్లాషర్ చిత్రంగా ప్రచారం పొందుతున్న ఈ సినిమాకు ‘ఏ’ సర్టిఫికెట్ లభించింది. థియేటర్లలో విడుదలకు కొన్ని గంటల ముందు చిత్రబృందం రిలీజ్ ట్రైలర్‌ను విడుదల చేసింది. కత్తిపోట్లు, కోతలు, భయపెట్టే సన్నివేశాలతో నిండిన ఈ ట్రైలర్ సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. ఇప్పటికే విడుదలైన తొలి ట్రైలర్‌లో సినిమా నేపథ్యాన్ని పరిచయం చేస్తూ, ఓ పార్టీలో జరిగే హింసాత్మక ఘటనల గురించి చూపించారు. తాజాగా వచ్చిన రిలీజ్ ట్రైలర్‌లో మాత్రం విశ్వక్ సేన్ పోషించిన డీఎస్పీ సంకల్ప్ నాయక్ పాత్రకు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారు. గోవాలో స్థానికులు స్థానికేతరులను, ముఖ్యంగా తెలుగు వారిని ఇబ్బందులకు గురిచేయడాన్ని సంకల్ప్ సహించడు. వారిని రక్షించాలనే ఉద్దేశంతో గోవాకు వెళ్లిన అతడి చుట్టూ కథ తిరుగుతుంది. ట్రైలర్ చివర్లో పార్టీలో అతడు సాగించే హత్యాకాండను చూపించారు. యాక్షన్‌తో పాటు స్లాషర్ తరహా సన్నివేశాలు ట్రైలర్‌లో ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. సంకల్ప్ నాయక్ పాత్రలో విశ్వక్ సేన్ దూకుడు, క్రూరత్వం స్పష్టంగా కనిపిస్తున్నాయి. పాత్రకు తగ్గట్టుగా ఆయన ఆగ్రహభరితమైన నటన ఆకట్టుకుంటోంది. హింసాత్మక సన్నివేశాలను కూడా ప్రత్యేకమైన శైలిలో, కొంత కార్టూన్ తరహా రూపంలో తెరకెక్కించడంతో సినిమాపై ఆసక్తి పెరిగింది. ఈ చిత్రంలో మురళీ శర్మ రాజకీయ నాయకుడిగా, శ్రీకాంత్ అయ్యంగార్ సీనియర్ పోలీసు అధికారిగా నటిస్తున్నారు. గాయత్రి భరద్వాజ్, తారక్ పొన్నప్ప తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. తారక్ సినిమాస్ పతాకంపై సందీప్ కకరాల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రవి బస్రూర్ సంగీతాన్ని అందించగా, తరుణ్ భాస్కర్ సంభాషణలు రాశారు. విడుదల ట్రైలర్‌లో కనిపిస్తున్న రక్తపాతం, వేగవంతమైన యాక్షన్ సన్నివేశాలు సినిమాపై అంచనాలను పెంచుతున్నాయి. మరి ‘కల్ట్’ ప్రేక్షకులను ఏ మేరకు ఆకట్టుకుంటుందో చూడాలి.



అది సీక్వెల్ కాదు, అక్కడితోనే క్లోజ్..
ధనుష్ ‘ఓం’ సినిమాపై క్లారిటీ ఇచ్చిన డైరెక్టర్!

కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ హీరోగా, టాలెంటెడ్ డైరెక్టర్ రాజ్ కుమార్ పెరియసామి దర్శకత్వంలో తెరకెక్కుతున్న హై-వోల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్ ‘ఓం -- చాప్టర్ 1 ‘అమరన్’ వంటి బ్లాక్‌బస్టర్ విజయం తర్వాత రాజ్ కుమార్ పెరియసామి తెరకెక్కిస్తుండటంతో ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా ఈ చిత్రానికి సంబంధించి దర్శకుడు రాజ్ కుమార్ పెరియసామి వెల్లడించిన ఆసక్తికరమైన విషయాలు సినిమాపై మరింత హైప్‌ను పెంచుతున్నాయి. ‘ఓం’ చాప్టర్ 1, చాప్టర్ 2 సినిమాల మధ్య ఎలాంటి సంబంధం లేదని దర్శకుడు స్పష్టం చేశారు. ఈ సినిమా టైటిల్‌లో ‘చాప్టర్ 1’ అని ఉన్నప్పటికీ, ఇది రెండు భాగాలుగా కొనసాగే సీక్వెల్ కాదని, మొదటి భాగంతోనే ఈ కథ పూర్తిగా ముగిసిపోతుందని ఆయన వెల్లడించారు. అలాగే తాము ఈ చిత్రాన్ని కేవలం ఒక భాషలో మాత్రమే కాకుండా, ద్విభాషా చిత్రంగా ప్లాన్ చేయనప్పటికీ.. తమిళ మరియు తెలుగు ప్రేక్షకులు ఇద్దరూ దీన్ని తమ సొంత స్ట్రెట్ సినిమా అనే అనుభూతిని పొందుతారని ధీమా వ్యక్తం చేశారు. ఈ చిత్రంలో నటీనటుల పాత్రలు అంత్యంత ప్రత్యేకంగా ఉంటాయని దర్శకుడు తెలిపారు. ముఖ్యంగా నేచురల్ బ్యూటీ సాయి పల్లవి (ఏఎస్‌పీ నిత్యా రెడ్డి పాత్రలో) మరియు టాలెంటెడ్ యంగ్ హీరోయిన్ శ్రీలీల ఇద్దరి పాత్రలు వారి ఇప్పటివరకు చేసిన సినిమాలకు, వారి కంఫర్ట్ జోన్‌కు పూర్తిగా భిన్నంగా, అవుట్ అండ్ అవుట్ కొత్తగా ఉంటాయని పేర్కొన్నారు. ఈ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో ధనుష్‌తో పాటు మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి, దిగ్గజ నటుడు నసీరుద్దీన్ షా వంటి ప్రముఖులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. వండర్‌బార్ ఫిలింస్ మరియు ఆర్‌టేక్ స్టూడియోస్ పతాకాలపై అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి సాయి అభ్యంకర్ సంగీతం అందిస్తున్నారు. అన్ని హంగులను పూర్తి చేసుకుని ప్రపంచవ్యాప్తంగా నవంబర్ 20న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది.

‘ఆ సీన్లు నాకూ నచ్చలేదు’..
పెద్ది సినిమాపై జాన్వీ తీవ్ర వ్యాఖ్యలు!



టాలీవుడ్ హీరో రామ్ చరణ్, దర్శకుడు బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో తెరకెక్కిన చిత్రం ‘పెద్ది’. ఈ సినిమాలో హీరోయిన్‌గా నటించిన జాన్వీ కపూర్ పాత్రపై గతంలో పలు విమర్శలు వచ్చాయి. ముఖ్యంగా సినిమాలో మహిళలను చూపించిన తీరుపై సోషల్ మీడియాలో చర్చ నడిచింది. ఈ నేపథ్యంలో జాన్వీ కపూర్ ఈ వివాదంపై స్పందించారు. తాజాగా ‘కాఫీ విత్ కరణ్’ షోలో మాట్లాడిన ఆమె.. సినిమాలో తన రోల్, మహిళలను చూపించిన విధానంపై వచ్చిన విమర్శలు నిజమేనని ఓపెన్‌గా ఒప్పేసుకున్నారు. ‘పెద్ది మూవీ చిత్రీకరణ సమయంలోనే కొన్ని సన్నివేశాల విషయంలో అసౌకర్యంగా అనిపించింది. వాటిపై మరింత గట్టిగా నా అభిప్రాయాన్ని వ్యక్తం చేసి ఉండాల్సింది. కొన్ని సన్నివేశాల విషయంలో మరింత బలంగా మాట్లాడాల్సింది. కొన్ని సీన్లు నాకూ నచ్చలేదు. భవిష్యత్తులో ఇలాంటి పొరపాట్లు మళ్లీమళ్లీ జరగకుండా చూసుకోవడమే నాకున్న ఏకైక మార్గం. దీని గురించి ఇప్పటివరకూ నేను స్పందించకపోవడానికి కారణం ఏంటంటే.. ఆ సినిమా కోసం చాలా మంది కష్టపడ్డారు. అందుకే మౌనంగా ఉన్నాను’ అని తెలిపారు. పెద్ది థియేటర్లలో విడుదలైన తర్వాత జాన్వీ పాత్రపై, ముఖ్యంగా కొన్ని సన్నివేశాలపై ప్రేక్షకుల నుంచి అప్పట్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. మహిళలను కొన్ని సీన్లలో చూపించే విధానంపై సోషల్ మీడియాలో నెటిజన్లు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విమర్శలపై దర్శకుడు బుచ్చిబాబు సైతం గతంలో స్పందించారు. ఆ తర్వాత వెంటనే స్పందించి వివాదాస్పద సన్నివేశాలను సినిమా నుంచి తొలగించారు.

Edited Printed Published & Owned by Embeti Kameswari. And Printed at VSR Publishers and Printers, #1-176, Vakadu Village and Post, Vakadu Mandal, Tirupati District, Andhra pradesh.
Published at VSR Publications, 1-176, Vakadu Village and Post, Vakadu Mandal, Tirupati District, Andhra pradesh. EDITOR Embeti Kameswari, PRGI. NO. APTEL/26/A2367